Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com
IRS PUBLICATIONS
irspublications12@gmail.com
సోమవారం, 12 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 64 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

## అదానీ గ్రూప్‌లో సెబీ చైర్‌పర్సన్‌కు వాటాలు

### మరో బాంబ్‌పేల్చిన హిండెన్‌బర్గ్

మారిసెస్ కంపెనీల్లోని ఇద్దరికీ రహస్య వాటాలు

కార్పొరేట్, రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు

మోదీ రాజీనామా చేయాలని ఆప్ డిమాండ్




అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ మరో బాంబ్ పేల్చింది. సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బచ్, ఆమె భర్తకు అదానీ సంస్థల్లో వాటాలు ఉన్నాయని ఆరోపించారు. మారిసెస్ కంపెనీల్లోని ఇద్దరికీ రహస్య వాటాలు న్నాయంటూ హిండెన్‌బర్గ్ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు. దీంతో.. మార్కెట్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హిండెన్ బర్గ్ ఆరోపణలతో మార్కెట్‌లో ఎలాంటి కుదుపు వస్తుందోనని భయపడుతున్నారు. ఏడాదిన్నరగా అదానీ వర్సెస్ హిండెన్ బర్గ్ ఎపిసోడ్ నడుస్తోంది. 2023 జనవరి 23న కూడా హిండెన్‌బర్గ్ అదానీ సంస్థలపై సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ తమ కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని విమర్శించారు. ధరలు పెంచిన షేర్లను తనఖా పెట్టి రుణాలు తీసుకొని మోసాలకు పాల్పడిందని గతేడాది హిండెన్ బర్గ్ ప్రధాన ఆరోపణ. కరేబియన్, మారిషస్‌ల నుంచి యూఏఈ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని అప్పటో బాంబ్ పేల్చింది.హిండెన్ బర్గ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు నేల చూపులు మిగతా 2లో..

**అదానీ మనీ సైఫనింగ్ కుంభకోణంలో ఉపయోగించిన ఆఫ్‌షోర్ సంస్థలలో సెబీ చైర్మన్ మధాబి పూరీ బుచ్‌కు వాటా ఉందని విజిల్‌బ్లోయర్ నుంచి పొందిన పత్రాలు చూపిస్తున్నాయని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపించింది. విజిల్‌బ్లోయర్ పత్రాలను ఉటంకిస్తూ.. బుచ్ జూన్ 5, 2015న సింగపూర్‌లో ఐపీఈ ప్లస్ ఫండ్ 1తో తన ఖాతాను తెరిచినట్లు నివేదిక పేర్కొంది. ఆఫ్‌షోర్ మారిషస్ ఫండ్‌ను ఇండియా ఇన్ఫోలైన్ ద్వారా అదానీ డైరెక్టర్ ఏర్పాటు చేశారని, పన్ను స్వర్గధామమైన మారిషస్‌లో నమోదు చేయబడిందని తెలిపింది.**

## 'సెబీ' పవిత్రత దెబ్బతింది..

ఆరోపణలపై జేపీసీ విచారణకు భయమెందుకు

ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు..?

**హిండెన్‌బర్గ్ నివేదికతో మోడిపై రాహుల్ విమర్శలు**

అదానీ గ్రూప్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ నేత జైరాం రమేశ్



అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మరోసారి తన నివేదికతో భారత్‌లో రాజకీయ దుమారానికి కారణమవుతోంది. సెబీ చైర్‌పర్సర్ మధాబీ పూరి భుచ్‌పై సంచలన ఆరోపణలు చేసింది. అయితే, దీనిపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేశాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెట్టారు. సెబీ యొక్క సమగ్రత "తీవ్రంగా రాజీ పడింది" అని అన్నారు. ఆరోపణలపై మిగతా 2లో..

## ప్రభుత్వ పతనానికి అమెరికానే కారణం

**దేశంలో అల్లర్లు ఆపేందుకే రాజీనామా చేశా**

**చాలామంది అమాయక విద్యార్థులు చనిపోయారు**

**బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా**

**బంగ్లాదేశ్ లో 7 లక్షల హిందువుల భారీ ర్యాలీ**

**దాడులకు వ్యతిరేకంగా నిరసన!**



బంగ్లాదేశ్‌లో జాబ్ కోటా ఆర్డర్‌పై విద్యార్థులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిరసనలు తీవ్ర హింసాకాండకు దారితీశాయి. ఇందుకు గానూ ఆ దేశ ప్రధాన మంత్రి షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయడంతోపాటు బంగ్లాదేశ్ నుంచి పారిపోవాల్సి వచ్చింది. తాజాగా, తమ ప్రభుత్వ పతనానికి అమెరికాన్తే కారణమని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. అయితే అమెరికా దేశానికి సెయింట్ మార్టిన్ అనే ద్వీపాన్ని అప్పగించినందుకే ఈ సమస్య వచ్చిందన్నారు. ఆనాడు బంగాళఖాతంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకే ఆ ద్వీపాన్ని అప్పగించారని ఆరోపించారు. కానీ ఈ విషయంలో ఛాందసవాదుల వల్ల తప్పుదోవ పట్టవద్దని కోరారు. ఇదిలా ఉండగా, షేక్ హసీనా ప్రస్తుతం ఇండియాలోనే ఉన్నారు.'దేశంలో అల్లర్లు పెరుగుతున్నందున ఆపేందుకే రాజీనామా చేశా. మిగతా 3లో..

## నేడు దేశవ్యాప్తంగా డాక్టర్ల నిరసన

**వైద్య సేవలు నిలిపివేయనున్న డాక్టర్లు..!**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్ కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్యురాలి దారుణ హత్యపై రెసిడెంట్ డాక్టర్లు తీవ్రంగా స్పందించారు. సోమవారం దేశవ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫోర్డా(ది ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ పేర్కొన్నది. ఈ మేరకు ఆ సంఘం తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేడీ నడ్డాకు కూడా లేఖ రాసింది. ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ వైద్యులకు మద్దతుగా ఈ చర్యను చేపడుతున్నట్లు తెలిపింది. కాగా, జూనియర్ వైద్యురాలి దారుణహత్యపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఫోర్డా శనివారం కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఇందుకు 24 గంటల మిగతా 3లో..

## వేడెక్కుతున్న విశాఖ రాజకీయం!

విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికపై కసరత్తు

ఎన్నికల్లో పోటీపై కూటమి నేతల కీలక సమావేశం



విశాఖపట్నంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోటీపై కూటమి నేతల కీలక సమావేశం అయింది. ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించనున్న అధిష్ఠానం నియమించిన కమిటీ.. ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన నివేదిక ఆధారంగా పోటీపై ఎన్డీయే కూటమి నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ఎమ్మెల్సీ పోటీపై కూటమి నేతల్లో ఏకాభిప్రాయం కొరవడింది. వైసీపీకి ఉన్న సంఖ్యా బలం ఆధారంగా పోటీ చేయకపోవడమే మంచిది అనే అభిప్రాయంలో కూటమిలోని సీనియర్లు ఉన్నట్లు సమాచారం. అయితే, ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో విజయం ఇచ్చిన జోష్ తో ఉన్న సమయంలో ఎమ్మెల్సీ ఫలితాలు తేడా వస్తే నెగటివ్ ఇంపాక్ట్ పడుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. నామినేషన్లకు రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. రేపు ( సోమవారం ) వైసీపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్

డ్యామ్ గేటు కొట్టుకుపోయి భారీగా నీరు

కర్నూల్ జిల్లాకు పొంచిఉన్న వరదముప్పు

డ్యామ్ కొట్టుకుపోవడంపై సీఎం చంద్రబాబు ఆరా

లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయాలని ఆదేశం



వేలాదిమంది రైతులకు జీవన ఆధారమైన తుంగభద్ర డ్యామ్ నుంచి 19వ క్రస్ట్ గేట్ చైన్ ఫెయిల్ అయింది. వరద ప్రవాహంలో డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతో 65 టీఎంసీల నీరు వృథాగా పోతోంది. ఇప్పటికే 35 వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోయింది. శనివారం రాత్రి 11 గంటలకు ఈ ఘటన జరగగా.. విషయం తెలిసిన నదీపరివాహక ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. రాత్రంతా నిద్రలేకుండా జాగారం చేశారు. ఏ సమయంలో వరద ముంచెత్తుతుందోనని భయపడ్డారు. ఎగువ ప్రాంతాల్లో మిగతా 2లో..

## ఇరాన్‌కి మద్దతు ప్రకటించిన చైనా..

సంక్షోభ సమయంలో ఇరాన్‌కి చైనా మద్దతుగా నిలిచింది. ఇరాన్ సార్వభౌమాధికారం, భద్రత మరియు జాతీయ గౌరవాన్ని కాపాడుకోవడంలో చైనా మద్దతు ఇస్తుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఆదివారం ఇరాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రికి ఫోన్ కాల్‌లో తెలియజేసినట్లు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే హత్యను బీజింగ్ ఖండించింది. ఈ దాడి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించిందని, ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసిందని వాంగ్ యీ చెప్పారు. హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే ఇరాన్ గడ్డ పైనే హత్యకు గురికావడంతో ఆ దేశం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారం కోసం వచ్చిన సమయంలో రాజధాని టెహ్రాన్‌లో హనియే హత్యకు గురయ్యాడు. అయితే, ఈ హత్యకు ఇజ్రాయిల్ బాధ్యత వహించనప్పటికీ, ఇరాన్ మాత్రం ఇది ఇజ్రాయిల్ పనే అని దీనికి ప్రతీకారం మిగతా 2లో..

## ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు సంతృప్తికరం

భోగాపురం పనులు 36.6 శాతం పూర్తి : 4.8 శాతం పనులు

అనుకున్న సమయం కంటే ముందే పూర్తి,

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే శక్తి యీ ఎయిర్ పోర్టుకే వుంది

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణిలతో కలసి పనుల పరిశీలన

రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలం

– త్వరలో ఏర్పాటయ్యే అవకాశం



సూర్యవాస్తవం,విజయనగరం,ప్రతినిధి: జిల్లాలోని భోగాపురం వద్ద నిర్మాణం జరుగుతున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం పనులు జరుగుతున్న తీరును బట్టి అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తిచేయగలమనే నమ్మకం తమకుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. వాస్తవానికి డిశంబరు 2026 నాటికి యీ ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తికావలసి వున్నప్పటికీ మిగతా 2లో..

## దివ్వెల మాధురికి రోడ్డు ప్రమాదం

**ప్రమాదంలో మాధురికి గాయాలు.. దువ్వాడ వివాదంలో కొత్త ట్విస్ట్**

గత రెండు మూడు రోజులుగా టీవీ చానెళ్లలో హల్‌చల్ చేస్తున్న దివ్వెల మాధురికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. టెక్కలి నుంచి పలాసకు వెళ్లుతుండగా ఆమె కారుకు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దివ్వెల మాధురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స అందించడానికి పలాస హాస్పిటల్‌కు తరలించారు. పలాస మండలం లక్ష్మీపూర్ టోల్ గేట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు మాధురి సెల్ఫ్ డ్రైవింగ్ చేస్తున్నారు. దీంతో ఆమెకు మిగతా 2లో..

## హోం మంత్రికి తప్పిన పెను ప్రమాదం

మంత్రి కాన్వాయ్ కి ఎదురుగా వచ్చిన బైకు

సడెన్ బ్రేక్ వేయడంతో మంత్రికి స్వల్పగాయాలు

ఏపీ హోం మంత్రి వంగలపూడి అనితకు పెను ప్రమాదం తప్పింది. విజయవాడ నుంచి పశ్చిమ గోదావరి జిల్లా కు వెళుతున్న ఏపీ హోం మంత్రి కాన్వాయ్ ఏలూరు వద్ద ఉంగుటూరు మండలం కైకరం వద్దకు రాగానే ఓ బైక్ మంత్రి మిగతా 2లో..



## నాణ్యమైన విద్యను అందించడంలో ఎంబియూ అగ్రగామి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పట్టుదలతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : డాక్టర్ ఎం మోహన్ బాబు

చంద్రగిరి సూర్య వాస్తవం ప్రతినిధి : దేశంలోనే విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం అగ్రగామిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఏ రంగంపేట సాయి నగర్ లోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మొదట స్నాతకోత్సవ, శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజ్ 13వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఛాన్సలర్ డాక్టర్ ఎం మోహన్ బాబు, సినీ నటుడు మంచు విష్ణు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కార్యదీక్షత తో ఉన్నత శిఖరాలకు ఎదిగి, స్థాయిని,హోదాను పక్కన పెట్టి పదిమందికి ఉపయోగపడేలా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. ఎం బి యూ ఛాన్సలర్ డాక్టర్ మంచు మోహన్ బాబు మిగతా 2లో..

## ఎయిర్ పోర్టు నిర్మాణం పనులు

# సంతృప్తికరం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ఇటీవల భోగాపురం ఎయిర్ పోర్టు పర్యటనకు వచ్చినపుడు నిర్ణీత గడువుకంటే ఆరు నెలలు ముందుగా జూన్ 2026 నాటికి పూర్తిచేయాలని గడువు విధించారని ఆ సమయానికే పూర్తిచేసే దిశగా వేగవంతంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవితో కలసి ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. జి.ఎం.ఆర్. గ్రూపు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ ఐ.ప్రభాకరరావు వారికి పనుల పురోగతిని వివరించారు. కేంద్ర రాష్ట్ర మంత్రులు ముందుగా ఎయిర్ పోర్టు టెర్మినల్ భవనం వద్దకు చేరుకొని పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం టెర్మినల్ భవనం మొదటి అంతస్థుపైకి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను తెలుసుకున్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటిసి) టవర్ నిర్మాణం పనులను కూడా మంత్రులు పరిశీలించారు. అనంతరం రన్ వే నిర్మాణాన్ని పరిశీలిస్తూ ఎల్ అండ్ టి సంస్థ ప్రాజెక్టు స్థలానికి చేరకున్నారు. అక్కడ నిర్మాణం పనులపై జి.ఎం.ఆర్. సంస్థ ప్రతినిధులు ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నిర్మాణం పనుల పురోగతిని వివరించారు. ప్రతి నెలా పనుల ప్రగతిని సమీక్షించి ప్రజలకు వివరిస్తామని స్పష్టంచేశారు. ఎయిర్ పోర్టు పనులు ఆగష్టు 11 నాటికి 36.6 శాతం పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. గత నెల జూలై 11 నాటికి 31.8 శాతం పనులు పూర్తికాగా గత నెల రోజుల్లో అదనంగా 4.8 శాతం పనులు జరిగాయని చెప్పారు. భారీవర్షాలు నిరంతరాయంగా కురుస్తున్న సమయంలోనూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు నిరాటంకంగా జరపడం వల్ల పనుల్లో యీ ప్రగతి సాధ్యమైందని పేర్కొంటూ జి.ఎం.ఆర్.సంస్థ ప్రతినిధులను, ఎల్ అండ్ టి ప్రతినిధులను మంత్రి అభినందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యీ ఎయిర్ పోర్టు పనులు అనుకున్న సమయానికంటే ముందుగా పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టి సారించి కృషిచేస్తున్నాయని చెప్పారు. వాస్తవానికి ముందు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం యీ సమయానికి 20శాతం పనులు పూర్తికావలసి వుండగా నేడు 36.6 శాతం పూర్తికావడం జరిగిందన్నారు.

ఎయిర్ పోర్టు నిర్మాణంలో ముఖ్యమైన ఎర్త్ వర్క్ పనులు గత నెలలో 97.1శాతం జరుగగా నేటికి 98శాతం పూర్తయినట్టు చెప్పారు. రన్ వే పనులు గత నెల ఇదే సమయానికి 32శాతం పూర్తికాగా ఈరోజు నాటికి 38.67శాతం పూర్తయినట్టు తెలిపారు. టాక్సీవే పనులు గత నెలలో 16.7 శాతం జరగగా, ఈరోజు నాటికి 20.78శాతం పూర్తయినట్టు పేర్కొన్నారు. టెర్మినల్ భవనం పనులు గత నెలలో 22.5 పూర్తికాగా ఈరోజుకు 27.2 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఏటిసి నిర్మాణం పనులు గత నెలలో 25.58శాతం పూర్తికాగా నేడు 30.69శాతం పూర్తయినట్లు చెప్పారు. సబ్ స్టేషన్‌లు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు వంటి నిర్మాణాలు 6 నుంచి 12 శాతం మేరకు పూర్తయినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చేశక్తి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వుందని తాను బలంగా నమ్ముతున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. అందుకే దీనికి అంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పనులు చేయించిన స్ఫూర్తితోనే యీ ఎయిర్ పోర్టు పనులను కూడా శరవేగంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం తమకు ఆదరించి ఎంతో గొప్ప విజయాన్ని అందించిందని, యీ ప్రాంత ప్రజలు తమపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఇక్కడి ప్రాజెక్టులకు అధికంగా ప్రాధాన్యత ఇస్తామని ఇటీవల భోగాపురం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు చెప్పారని మంత్రి గుర్తు చేశారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలో యీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఆర్.సి.ఎస్. ఉడాన్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, యీ పథకం ద్వారా మనదేశ పౌరవిమానయాన రంగం ప్రపంచంలోనే ఉన్నతస్థాయికి వెళ్లే అవకాశం ఉందని కేంద్ర పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఏ రంగంలోనూ లేనివిధంగా యీ రంగంలో 16శాతం వృద్ధిరేటు నమోదవుతోందన్నారు. నవీ ముంబాయి, నోయిడా వద్ద నిర్మిస్తున్న కొత్త ఎయిర్ పోర్టులను వచ్చే ఏప్రిల్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో పౌరవిమానయాన రంగంలో గణనీయమైన పురోగతి సాధిస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల వసతులను గణనీయంగా పెంచేందుకు తమ మంత్రిత్వశాఖ కృషి చేస్తుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా మూలపేట, దగదర్తి, నాగార్జున సాగర్, కుప్పం ఎయిర్ పోర్టులతో పాటు అనంతపూర్, ఒంగోలులో కూడా కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వున్నాయని, వీటిని పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా మరో ఎయిర్ పోర్టు లేదని, కొత్తగూడెం, ఆదిలాబాద్, వరంగల్ వంటి ప్రాంతాల్లో నిర్మాణానికి ప్రతిపాదనలు పరిశీస్తామన్నారు.

విశాఖలో రైల్వే జోన్ అతి త్వరలో ఏర్పాటు కానుందని తాను భావిస్తున్నట్టు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. రైల్వే శాఖకు రాష్ట్ర ప్రభుత్వం విశాఖ నగరంలో ఇచ్చేందుకు ప్రతిపాదించిన 52 ఎకరాల స్థలం ఎంతో అనువుగా వుందని, రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా వుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికారులు సంయుక్తంగా సమావేశమై రైల్వే జోన్ ఏర్పాటుకు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టారని, త్వరలోనే విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభమవుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు యీ విషయమై రైల్వే మంత్రితో చర్చలు జరిపామన్నారు.

ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రాంతం వద్ద కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిశారు. యీ పర్యటనలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జి.ఎం.ఆర్. గ్రూపు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ ఐ.ప్రభాకరరావు, జిఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ సి.ఇ.ఓ. మన్మోయ్ రాయ్, ప్రాజెక్టు హెడ్ (కార్పొరేట్ రిలేషన్స్) బి.హెచ్.ఏ. రామరాజు, చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అదానీ గ్రూప్‌లో సెబీ చైర్‌పర్సన్‌కు

# వాటాలు

మొదటిపేజీ తరువాయి..

చూశాయి. ఆ తర్వాత ఇన్వెస్టర్లలో నమ్మకం పెంచడానికి గౌతమ్ అదానీ చాలా చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఫైనల్ గా మళ్లీ షేర్ విలువ పైకి వచ్చింది. హిండెన్‌బర్గ్ నివేదికపై సెబీ దర్యాప్తు చేసి కీలక విషయాలను కూడా ప్రకటించింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందనే ఆరోపణల్లో నిజం లేదని తేల్చి చెప్పింది. అంతేకాదు.. హిండెన్‌బర్గ్ నివేదిక వెనక చైనా హస్తం ఉందనే ఆరోపణలు కూడా అప్పట్లో వచ్చాయి. ఇప్పుడు అదానీ గ్రూప్ కంపెనీల్లో సెబీ చైర్మన్ కు షేర్లు ఉన్నాయని ప్రకటించింది. గతంలో తమ నివేదికపై సెబీ దర్యాప్తు చేయకపోవడానికి కూడా ఇదే ప్రధాన కారణమని హిండెన్ బర్గ్ ప్రధాన విమర్శ. ఇక రాజకీయపక్షాలు సైతం ఈ వివాదంలోకి ఎంటరయ్యాయి. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సెబీ వంటి సంస్థల విశ్వసనీయతను కాపాడాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కోరారు. ఇక ఆమ్ ఆద్మీ అయితే.. ఏకంగా ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. హిండెన్‌బర్గ్ రెండు నివేదికలతో.. సెబీకి, అదానీకి మధ్య లింకులు ఉన్నాయని ఆ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు చేయాలని గతంలోనే సుప్రీంకోర్టు ఆదేశిస్తే.. ఈ దర్యాప్తు ఎక్కడికి వెళు తుందో చెప్పలేమని సెబీ అనడాన్ని ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్ తప్పుబట్టారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను బీజేపీ గట్టిగానే తిప్పికొడుతోంది. దేశంలో ఆర్థిక ఆత్మనిర్భరత కోసం తాము పనిచేస్తుంటే, ఆర్థిక అరాచకం ప్రబలడానికి కాంగ్రెస్, ఇతర విపక్షాలు కుట్రలు చేస్తున్నాయని బీజేపీ మండిపడింది. దేశ ఆర్థిక సంస్థలపై దాడులు చేస్తున్న ఈ పార్టీలకు, విదేశీ సంస్థలతో ఎలాంటి సంబంధం ఉందో చెప్పాలని బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది డిమాండ్ చేశారు.

## 'సెబీ' పవిత్రత దెబ్బతింది..

మొదటిపేజీ తరువాయి..

"చిన్న రిటైల్ ఇన్వెస్టర్ల సంపదను కాపాడే బాధ్యతను అప్పగించిన సెక్యూరిటీస్ రెగ్యులేటర్ సెబీ యొక్క సమగ్రత, దాని చైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో తీవ్రంగా రాజీ పడింది" అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా వీడియోని విడుదల చేశారు. సెబీ చైర్‌పర్సన్ ఎందుకు రాజీనామా చేయలేదో దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులు తెలుసుకోవాలనుకుంటున్నారని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. దేశవ్యాప్తంగా నిజాయితీగల పెట్టుబడిదారులు ప్రభుత్వానికి ప్రశ్నలు వేస్తున్నారని, సెబీ చైర్‌పర్సన్ ఎందుకు మధాబీపూరి బుచ్ ఎందుకు రాజీనామా చేయాలేని అడుగుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. పెట్టుబడిదారులు కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకుంటే ప్రధాని మోడీ, సెబీ చైర్‌పర్సన్, గౌతమ్ అదానీ జవాబుదారీగా ఉంటారా..? అని అడిగారు. సుప్రీంకోర్టు ఈ విషయాన్ని సుమోటోగా పరిశీలిస్తుందా..? అని వీడియోలో ప్రశ్నించారు. మధాబి పూరి బుక్ మారిషస్‌లోని ఆఫ్‌షోర్ ఫండ్స్‌లో రహస్యంగా పెట్టుబడి పెట్టారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. ఇదిలా ఉంటే హిండెన్‌బర్గ్ నివేదికను బీజేపీతో పాటు పరిశ్రమ వర్గాలు తప్పుపట్టాయి. ఈ నివేదికపై పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, పెట్టుబడిదారులు విమర్శలు గుప్పించారు. మరోవైపు తమకు మధాబి పూరి బుచ్‌తో ఎలాంటి సంబంధాలు లేవని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. హిండెన్ బర్గ్ ఎత్తుగడ వెనక కాంగ్రెస్ హస్తం ఉందని ఒక రాజకీయ వర్గం నేతలు ఆరోపిస్తున్నారు. హిండెన్‌బర్గ్ ఎల్లో జర్నలిజంలో మునిగిపోయిందని పలువురు మార్కెట్ నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదానీ గ్రూప్‌పై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. "అదానీ గ్రూప్ చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గల కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేకపోయింది" అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. 2023లో అదానీ గ్రూప్ చేస్తున్న అవకతవకలపై హిండెన్‌బర్గ్ నివేదిక వెలువరించినప్పుడు 13 అనుమానాస్పద లావాదేవీలపై దర్యాప్తు చేస్తున్నామని సెబీ నిపుణుల కమిటీకి తెలిపిందన్నారు. ఇందువల్లే ఇప్పటికీ వారు చేస్తున్న దర్యాప్తు పూర్తి కాలేదేమో అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ముందు పార్లమెంటు సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగుతాయని చెప్పిన కేంద్ర ప్రభుత్వం.. ఆగస్టు 9న మధ్యాహ్నం అకస్మాత్తుగా వాయిదా వేయడానికి కారణం ఏమై ఉండొచ్చో ప్రజలకు ఇప్పుడు అర్థమవుతోందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా ఎక్స్ వేదికగా స్పందిస్తూ "సెబీ ఛైర్మన్ కూడా అదానీ గ్రూపులో పెట్టుబడిదారుడే.. ఇక్కడ క్రోనీ క్యాపిటలిజం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు సీబీఐ, ఈడీ సెబీ చీఫ్‌పై దర్యాప్తు ప్రారంభిస్తారా?" అంటూ ప్రశ్నించారు. గతంలో అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను సుప్రీం పునఃసమీక్షించాలని ఆమె కోరారు. శివసేన (యూబీటీ) నాయకురాలు ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ అదానీ గ్రూప్ కంపెనీల వివరాలను కోరుతూ తాను రాసిన లేఖలకు సెబీ ఎందుకు సమాధానం ఇవ్వలేదో ఇప్పుడు స్పష్టమైందని అన్నారు.



# సరికొత్త వంగడాలు..

### 109 రకాల పంటల వంగడాలను విడుదల చేసిన ప్రధాని

వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం సరికొత్త విత్తనాలను విడుదల చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల్లో అధిక దిగుబడినిచ్చే, రకరకాల వాతావరణల పరిస్థితిని తట్టుకునేలా ఈ బయోఫోర్టిఫైడ్ విత్తనాలను తయారు చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అధిక దిగుబడినిచ్చే 109 రకాల పంటల వంగడాలను ప్రధాని మోదీ విడుదల చేశారు. 109 రకాల వంగడాలలో 61 పంటల్లో 34 క్షేత్ర పంటలు, 27 ఉద్యాన పంటలు ఉన్నాయి. ఈ విత్తనాల్లో.. పొలాల్లో పండే పంటల విషయానికొస్తే.. మినుము, నూనెగింజలు, చిక్కుడు, చెరకు, పత్తి సహా ఇతర పంటలు ఉన్నాయి. అలాగే ఉద్యాన పంటల విషయానికొస్తే, వివిధ రకాల పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, పువ్వులు, ఔషధ పంటలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రైతులతో పాటు శాస్త్రవేత్తలతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో పలు అంశాలపై చర్చించారు. ఇక షకాహార లోపం లేని భారతదేశాన్ని రూపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా బయోఫోర్టిఫైడ్ రకాల పంటలను ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. దీంతో రైతులకు మంచి ఆదాయం రావడంతోపాటు పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు లభిస్తాయని కేంద్రం అంచానవేస్తోంది.






## నాణ్యమైన విద్యను అందించడంలో

# ఎంబియూ అగ్రగామి

మొదటిపేజీ తరువాయి..

సినీ, విద్యారంగంలో కూడా నైపుణ్యాన్ని సాధించి అగ్రస్థానాన్ని సాధించడం గొప్ప విషయం అన్నారు, సేవా దృక్పథంతో పేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించి విద్యనందించడం అభినందనీయమన్నారు. ఎం బి యూ చాలా విశాలమైన మానస సరోవరం లాగా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. నేటి పేటి ప్రపంచంలో ఎదుటి వ్యక్తులను ఓడించడం కన్నా వారి మనసును గెలిచి అద్భుత విజయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్ మంచు మోహన్ బాబు మాట్లాడుతూ 32 సంవత్సరాల కృషి ఫలితమే నేడు శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థలు యూనివర్సిటీ స్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. తల్లి తండ్రి గురువు దైవాలను మరిచిన వారికి పుట్టగతులు ఉండు ఉన్నారు, తన తల్లిదండ్రులు, తన గురువు గారైన దాసరి నారాయణరావు ఆశీస్సులతోనే ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని మోహన్ బాబు కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులు ఎం బి యూ, శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను పంపిణీ చేసి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టు విక్రమార్కను దుశ్యాలువ పుష్ప హారాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రొ ఛాన్సెలర్ మంచు విష్ణు, ఉపకులపతి నాగరాజ రామారావు, రిజిస్టర్ సారధి, డీన్లు, ఆచార్యులు, అధ్యాపకులు, ఎంబియూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెూం మంత్రికి తప్పిన పెను ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

కాన్వాయ్ కి అడ్డంగా రావడంతో దాని వెనుకే వస్తున్న మంత్రి కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో మంత్రికి స్వల్పగాయాలు అయ్యాయి. అయితే ఊహించని రీతిలో జరిగిన ఈ ప్రమాదంలో మంత్రి కారుతో సహా ముందున్న కాన్వాయ్ కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయి. కాగా ఎవరికీ ఎటువంటి ప్రమాదకరమైన గాయాలు తగలకపోవడంతో మంత్రి భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.మంత్రి అనితను మరో వాహనంలో ఎక్కించి అలంపురం పంపించారు. ప్రమాదానికి కారకుడైన యువకుడు, అతని బైక్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. మంత్రి కాన్వాయ్ నే ఓవర్ క్రాస్ చేయడానికి కారణం ఏమైవుంటుంది? దీని వెనుక ఏదైనా కుట్ర కోణం ఉందా అని పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సోషల్ మీడియాలో మాత్రం వంగలపూడి అనిత క్షేమం అనే వార్తపై నెటిజన్లు స్పందిస్తున్నారు. అనిత మేడంకు పెద్ద ప్రమాదమే తప్పిందని..స్పీడ్, రాష్ డ్రైవింగ్ కింద ఆ యువకుడిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోస్టింగులు పెడుతున్నారు.

## దివ్వెల మాధురికి రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

గ్గాయాలు ఎక్కువే అయినట్టు తెలిసింది. కాగా, దివ్వెల మాధురి మాత్రం ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని, తాను కావాలనే కారును ఢీకొన్నానని చెప్పారు. వాణి తనపై చేస్తున్న ఆరోపణలతో మనస్తాపం చెందానని, ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే తాను ఆగి ఉన్న కారును ఢీకొన్నానని వివరించారు. తనకు చికిత్స అందించవద్దని వైద్యులకు విజ్ఞప్తి చేశారు. తనకు బతకాలని లేదని కంటతడి పెట్టుకున్నారు. తనపై విపరీతంగా ట్రోలింగ్స్ వస్తున్నాయని ఆవేదన చెందారు. తనపై ఆరోపణలు చేస్తే తీసుకోగలనని, కానీ, తన పిల్లలపై ట్రోలింగ్స్‌ను తట్టుకోలేనని చెప్పారు.ఆ తర్వాత పోలీసులు, ఆమె కుటుంబ సభ్యులు కలిసి మాధురిని పలాస ప్రభుత్వ ఆస్పత్రి నుంచి విశాఖ అపోలో హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రిలో పోలీసులు తనని ఇబ్బందిపెట్టారన్నారు. మీడియాతో మాట్లాడతానంటే సహకరించలేదని ఆరోపించారు. తనకు బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారని, ఆల్కహాల్ పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించారని మండిపడ్డారు. తలకు బలమైన గాయాలయ్యాయని, స్కానింగ్ చేస్తే ఏమైందో తెలుస్తుందని వివరించారు. ఆత్మహత్య నేరమని తెలుసని, కానీ, వాణి చేస్తున్న ఆరోపణలతో ఆ క్షణం ఏమీ తోచలేదని దివ్వెల మాధురి పేర్కొన్నారు. ఇక డీఎస్పీ మాట్లాడుతూ.. ఎదుటి కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, మాధురి కారు వారి కారును ఢీకొనడంతో వారంతా గాయాలపాలయ్యారని వివరించారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని, ఇందులో భాగంగానే రక్త నమూనాలు సేకరించామని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వివాదంలో ఆయన భార్య దువ్వాడ వాణి, మాధురి మధ్య మాటల యుద్ధం జరిగింది. వారి వివాదం మీడియాకు ఎక్కడంతో రాష్ట్రమంతా రచ్చ రచ్చగా మారింది. ఒకరిపై ఒకరు ఊహించని రీతిలో ఆరోపణలు, పంచ్‌లు వేసుకున్నారు. దువ్వాడ వాణి, ఆమె కుమార్తెలు మాధురిపై మీడియా ముందు తీవ్ర ఆరోపణలు చేయడంతో వివాదం రచ్చకెక్కింది.



## ఇరాన్‌కి మద్దతు ప్రకటించిన చైనా..

మొదటిపేజీ తరువాయి..

తప్పకుండా ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయిల్‌పై దాడికి ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశించినట్లుగా వార్తలు వచ్చాయి. దీంతో ఒక్కసారిగా మిడిల్ ఈస్ట్‌లో టెన్షన్ వాతావరణం ఏర్పడింది.

# కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్

మొదటిపేజీ తరువాయి..

కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తుంగభద్ర డ్యామ్ కు భారీగా వరద నీరొచ్చి చేరుతోంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 133 టీఎంసీలు కాగా.. 33 టీఎంసీలు సిల్ట్ తో నిండిపోయింది. ప్రస్తుతం 100 టీఎంసీల సామర్థ్యంతో ఉంది. 100 టీఎంసీల సామర్థ్యం వరదనీటితో నిండిపోవడంతో.. అధికారులు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అనూహ్యంగా శనివారం రాత్రి 19వ క్రస్ట్ గేట్ చైన్ తెగిపోవడంతో నది పరివాహక ప్రాంతంలోకి 35 వేల క్యూసెక్కులకు పైగా నీరు వృథాగా పోయింది. గేట్ చైన్ తెగిపోవడంతో వరదనీరు ముంచుకొస్తుందని తెలిసి.. సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ లో 19వ గేటు చైన్ తెగిపోయి కొట్టుకుపోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ లను అడిగి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. డ్యామ్ గేటు కొట్టుకుపోయి భారీగా నీరు వస్తుండటంతో.. ఉమ్మడి కర్నూల్ జిల్లాకు వరదముప్పు పొంచి ఉంది. ఈ క్రమంలో జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే ప్రాజెక్టు వద్దకు వెంటనే డిజైన్ టీమ్ ను పంపాలని సీఎం సూచించారు. డ్యామ్ అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆదేశించారు. ప్రస్తుతం తుంగభద్రలో 6 మీటర్ల ఎత్తు వరకూ నీరు ఉందని, అధికారులు స్టాప్ లాక్ అరేంజ్ చేయడం ద్వారా నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంకు వివరించారు సాయిప్రసాద్. డ్యామ్ వద్ద తాత్కాలికంగా స్టాప్ లాక్ ఏర్పాటు చేసేందుకు ఇబ్బందులున్నట్లు మంత్రి



పయ్యావుల సీఎంకు తెలిపారు. డ్యామ్ డిజైన్ పాతది కావడం, గేట్లు వర్టికల్ గా ఉండటం వల్ల స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారాయన. ఇదిలా ఉండగా డ్యామ్ గేట్లన్నింటినీ ఎత్తి లక్షక్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కౌతాలం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డ్యామ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. అవసరమైనవారు హెల్ప్ లైన్ నంబర్లు 1070, 112 సంప్రదించాలని సూచించారు. తుంగభద్ర నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల అధికారులు అప్రమత్తమయ్యారు. సుంకేశుల, శ్రీశైలం రిజర్వాయర్ గేట్ల సామర్థ్యం, నిర్వహణపై అధికారులు చర్చించారు. తుంగభద్ర నుంచీ వరద నీరు వస్తుండటంతో.. సుంకేశుల డ్యామ్ గేట్లను ముందుగానే ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీశైలం నుంచి కూడా ఔట్ ఫ్లో ను పెంచే యోచనలో ఉన్నారు. తుంగభద్ర నీటిపారుదల శాఖ అధికారులు సైతం తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంత్రి శివరాజ్, కొప్పళ ఎమ్మెల్యే రాఘవేంద్ర, నీటిపారుదలశాఖ నిపుణులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.అయితే.. డ్యామ్ ప్రధాన గేటు గొలుసు దెబ్బతినడంతో.. ఇప్పుడు మరమ్మతులు చేయడం సాంకేతిక నిపుణులకు సవాలుగా మారింది. ఎమర్జెన్సీ గేట్లు లేకపోవడంతో అధికారులు నీటివృథాను అరికట్టలేకపోతున్నారు. డ్యామ్ నీటిమట్టం నుంచి 70 టీఎంసీలు ఖాళీ చేస్తే గానీ రిపేర్ చేసే పరిస్థితి లేదు. అదే జరిగితే 4 కర్ణాటకలో 4 జిల్లాలు తీవ్ర నీటికష్టాలను ఎదుర్కోక తప్పని పరిస్థితి. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అప్పుడు కూడా డ్యామ్ గేట్ల మరమ్మతులు చేసేందుకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి.

# రైతు బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు

### రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోండి బాబు
### చంద్రబాబుపై జగన్ మరోసారి ఆగ్రహం

సీఎం చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబూ.. 2023–24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు. దీనివల్ల రైతులకు ఉచిత పంటలబీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది.

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియంను వైసీపీ హయాంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలోనే చెల్లించి నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నాం. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుంది. ఇదిజరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుంది. గతంలో ఎన్నడూలేని విధంగా వైసీపీ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్లు అందించి వారికి అండగా నిలిచాం. దీంతో ఉచిత పంటల బీమా విషయంలో మన రాష్ట్రం దేశంలో పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఎన్నికల కోడ్ కారణంగా 2023–24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయాయి. ఆ తరువాత వచ్చిన మీ ప్రభుత్వం వెంటనే స్పందించి చెల్లించాల్సింది. కానీ, ఈ విషయాన్ని అసలే పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రీమియం కట్టకపోవడంతో కేంద్రం కూడా తన వాటాను ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికి జూన్, జులై మాసాలు గడిచిపోయాయి. ఆగస్టు నెలలో పక్షం రోజులు పూర్తికావొస్తున్నాయి. అయినా మీ ప్రభుత్వంలో ఎలాంటి కదలికలేకపోవడం అత్యంత విచారకరం. ఈ ఏడాది కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు కారణంగా పంటలు దెబ్బతినే ప్రమాదం నెలకొని ఉన్నది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించి రైతులకు పంటల బీమా కింద చెల్లింపులు జరిగేలా చర్యలను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## ప్రజలకు భరోసా కల్పించాలి

జిఎస్టీ ద్వారా జీవితాలు అతలాకుతలం అవుతున్నా..మోడీ ప్రభుత్వం కించిత్ కూడా పాశ్చాత్తాపం చెందడం లేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రస్తావించిన తరవాత పార్లమెంటులో పలువురు సభ్యులు దీనిని ప్రస్తావించారు. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన సమాధానం చూస్తే షాక్ కావాల్సిందే. ఆమె సమాధానం తలబిరుసుతో ఉన్నట్లుగా ఉంది. జీవిత, ఆరోగ్య బీమాపాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించిన తీరు చూశాక..మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను ప్రస్తావించడ మే తప్పన్న రీతిలో ఉన్నట్లుగా అర్థం చేసుకోవాలి. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై చర్చించేది లేదన్న ట్లుగా మోడీ బృందం తీరు ఉంది. జిఎస్టీ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా బీమాపై జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ఎదురు ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. అంటే గడ్కరీ లేవనెత్తిన అంశంపై అంటూ...ఎకసక్కెంగా మాట్లాడారు. అంతేగాకుండా లోక్‌సభలో నిర్మలా సీతరామన్ లాగా సమాధానం చెబితే...ప్రజలు మెచ్చరని గుర్తించాలి. పార్లమెంటులో బిజెపి, ఎన్‌డిఎ కూటమి సభ్యులు కూడా ఆమెకు మద్దతుగా చప్పట్లు కొట్టడం మరింత దారుణంగా చూడాలి. నిజంగా ఈ అంశంపై విపక్షాలు గట్టిగా నిలబడి కొట్లాడాల్సిందే. జిఎస్టీ వల్ల జరుగుతున్న నష్టాలను, అనర్థాలను చర్చించాల్సిందే. కానీ విపక్షాలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. మొత్తంగా మోడీ తాను తెచ్చిన జిఎస్టీకి మూడే కొమ్ములు అన్న చందంగా తలబిరుసుగా,నిరంకుశంగా ముందుకు సాగుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తే ..అది ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభలో కొట్లాడుతున్నాయన్న భావనలో మోడీ బృందం ఉంది. ఈ అంశం అధికార బిజెపికి, ఇండియా కూటమికి మధ్య ఉన్న సమస్య కాదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించటనట్లుగా లేదు. ఇది కోట్లాదిమంది భారతీయులు ఎదుర్కొంటున్న సమస్య. గత పదేళ్లుగా మోడీ ఏ అంశంపైనా చర్చించడం లేదు. పక్కనున్న బంగ్లాలో రిజర్వేషన్ల చిచ్చు.. ఆ దేశ ప్రధానిని పారిపోయేలా చేసింది. ఇలాంటి సమయంలో కూడా ఇక్కడ సమస్యల ను ప్రస్తావిస్తే చర్చ చేయకుండా పొగరుగా సమాధానం ఇవ్వడం సరికాదు. నిజంగా జిఎస్టీ కావచ్చు.. మరేదైనా సమస్య కావచ్చు...మోడీ ఈ మధ్య మాట్లాడడం లేదు. దేశంలో ఎంతగా ఆందోళన వ్యక్తం అవుతున్నా పట్టించుకోవడం లేదు. మోడీ అధికారంలోకి రాకముందు మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ పలు సందర్భాల్లో విమర్శించారు. ఇప్పుడు అదే మోడీ మౌనిగా మారారు. తాను చేయదల్చు కున్నది చేస్తున్నారు. చెప్పదల్చుకున్నదే మాట్లాడుతున్నారు. పార్లమెంట్ జరుగుతున్నా హాజరు కావడం లేదు. ప్రజల సమస్యలు ప్రస్తావనకు వచ్చినా పట్టించుకోవడం లేదు. మన్మోహన్‌ను నిందించిన మోడీ తాను చేస్తున్నదేమిటో గుర్తించడం లేదు. వైఫల్యాలను బీజేపీ అంగీకరించ వలసిన సమయం ఇక ఆసన్నమైంది. పార్లమెంటులో మాట్లాడరాదనే మౌనవ్రతాన్ని ప్రధాని మోదీ చేపట్టారని గతంలో అనేకమార్లు విపక్షాలు విమర్శించాయి. నితిన్ గడ్కరీ బిజెపిలోనూ, మంత్రివర్గంలోనూ ఎంతో సీనియర్ నేత. బిజెపి అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. అలాంటి కేంద్రమంత్రి ప్రస్తావించిన జిఎస్టీ అంశాన్ని చర్చించాల్సిన అసవరం ఉంది. విపక్షాలు కూడా గాలివాటంగా జిఎస్టీ ఎత్తేయాలని కోరడం లేదు. బీమాపైనా, చేనేతలపైనా జిఎస్టీ ఎత్తేయాలని కోరుతున్నారు. తాజాగా చేనేతపై జిఎస్టీ ఎత్తేసేందుకు కేంద్రంతో మాట్లాడుతానని ఎపి సిఎం చంద్రబాబు కూడా హామీ ఇచ్చారు. అంటే పన్నలు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించే ఆయన ఈ మాట అన్నారని భావించాలి. నిజానికి పార్లమెంటులో చర్చలో పాల్గొని ప్రస్తావించే ప్రతి ఒక్కరి ప్రసంగంలోని విషయాలను సానుకూలంగా తీసుకోవాలి. వాటికి సానుకూల వైఖరితోనే సమాధానం చెప్పాలి. ప్రజలకు భరోసా కల్పించాలి.కానీ మోడీకి అలాంటి ఉద్దేశ్యం లేదని మరోమారు స్పష్టమయ్యింది. ప్రజలు నేరుగా పార్లమెంటుకు వచ్చి ప్రశ్నలు అడగరు. ఎవరో ఒక ఎంపి ద్వారా ప్రశ్నలు అడుగుతారు. పత్రికల ద్వారా సమాచారం చేరవేస్తారు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు వివిధ వేదికల ద్వారా చర్చకు పెడతారు. కానీ నిర్మలా సీతారామన్ దీనిపై ఆలోచిద్దామని చెప్పకుండా పెడసరంగా..ఇది ఇలాగే ఉంటుందని సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు. నిజానికి ప్రజలు ఇలాంటి సమాధానం కోరుకోవడం లేదు. జిఎస్టీ వడ్డింపులు తగ్గించబోమని చెప్పడానికి కారణాలు ఏమిటో చెప్పాలి. ఎందుకు తగ్గించరో చెప్పాలని కోరుకుంటున్నారు. ఇలాంటి సమాధానాల ద్వారా దేశానికి ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం తేలిపోయిన తరవాత జనానికి మరోమారు మోడీపై విశ్వాసం పోవడం ఖాయం. అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న జిఎస్టీ వడ్డింపులపై కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. కానీ ఎలాంటి జవాబుదారీ వహించక పోవడం దారుణం కాక మరోటి కాదు. ప్రజలను పట్టిపీడిస్తున్న పన్నలు వ్యవస్థను సంస్కరించాల్సిందే. తుమ్మినా దగ్గినా జిఎస్టీ అంటే ప్రజలు బతికేదెలా అని ఆలోచించాలి. దీనిపై ఎసి గదుల్లో కొందరు చర్చించకుండా గ్రామాలకు వచ్చి చర్చించాలి. పలు వేదికల ద్వారా చర్చ చేయాలి. అప్పుడే అసలు సంగతులు బయటకు వస్తాయి.

# ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాల తయారీ

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మట్టి విగ్రహాలనే వాడాలని చెప్తోన్నా...పట్టించుకోకుం డా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న అధికారులు

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన వైనం

తయారీదారులు టెంట్లు అన్నీ కొత్తపల్లి పంచాయతీలోనే

మామూళ్ల మత్తులో అధికారులు ..

అధికారుల తీరు.. పర్యవరణంపై ప్రభావం పడే అవకాశం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాల తయారీ జరుగుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మట్టి విగ్రహాలనే వాడాలని చెప్తోన్నా... పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన వైనం కనిపిస్తోంది. తయారీదారులు టెంట్లు అన్ని అధికంగా కొత్తపల్లి పంచాయతీలోనే వున్నాయి. మట్టివిగ్రహాలు ఉపయోగించమని ప్రభుత్వం చెప్తోన్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

నివాసాల మధ్య రసాయనాలతో తయారుచేసే విగ్రహ టెంట్లు వున్నాయి. అంతా బిల్లులు లేని వ్యాపారమే, లక్షల్లో లావాదేవీలు జరుగుతుంటే సేల్స్ టాక్స్ అధికారులు ఏమయ్యారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక్కో విగ్రహం ధర 50000 వేల పై మాటే ...లక్షవరకు పలుకుతోన్న విగ్రహం ధర. సెక్రెటరీ, ఎంపిడివో, మునిసిపల్ కమిషనర్,పర్యావరణ పరిరక్షణ అధికారులకు తెలియకుండానే ఇది జరుగుతుందా అంటూ ప్రజలు ప్రశ్నించారు. అత్యుత్సహంగా ఎన్ఓసి లేకుండానే మామూళ్లు తీసుకుని విద్యుత్ సరఫరా విద్యుత్ అధికారులు ఇచ్చినట్లు బాహాటంగానే విగ్రహ తయారీదారులు చెప్తున్నారు.

అధికారుల తీరు ...పర్యవరణంపై ప్రభావం పడే అవకాశం ఉందంటున్నారు. అధికారుల తీరు ఎలా ఉందంటే తమకు ఇవ్వాల్సింది ఇచ్చి మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అన్నట్లుగా ఉందంటున్నారు. వివరాల్లోకి వెళ్తే... నెలరోజుల్లో వినాయకచవితి పండుగ ఉండగా... ప్రొద్దుటూరు శివాళ్లలో దాదాపుగా 10 నుండి 15 చోట్ల పెద్ద పెద్ద టెంట్లు ఏర్పాటు చేసి,వినాయక విగ్రహాల తయారీని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ నేపధ్యంలో ప్రభుత్వాలు ప్రజలకు ప్రకృతి పరిరక్షణకు ంవాల్సిన మార్గదర్శకాలను జారీచేసి,వాటిని ప్రతీఒక్కరు తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీచేసినప్పటికీ,ప్రొద్దుటూరులో మాత్రం ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు తుంగలోతొక్కి, అధికారులు...మరియు వినాయక విగ్రహాల



తయారీదారులు వ్యవహరిస్తున్నారు ..ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేయడం వలన అందులో ఉన్న జిప్సం, గంధకం, మెగ్నీషియం, వంటి హానికరమైన రసాయనాలు నీటిలో కలవడం వలన, మరియు విగ్రహాలకు వేసే కృత్రిమరంగులలో ఉండే రసాయనాలు, పాదరసం, ఆర్సెనిక్, తగరం, కార్బన్, కాడ్మియం వలన, శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు ప్రజలకు మరియు ఆ నీటిని తాగిన జంతువులకు,ప్రాణులకు ప్రాణహాని కలిగే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రతీ సంవత్సరం మట్టితో చేసిన విగ్రహాలను వాడండి అని ప్రభుత్వం చెప్తోన్నా దానిని అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. కాగా అధికారులు విగ్రహాల తయారీ దారులవద్దకు వెళ్లి, మీరు పెద్దవారితో మాట్లాడుకొండని చెప్పారంటూ బాహాటంగానే విగ్రహతయారీదారులు చెప్తున్నారు. ఈ విగ్రహ తయారీ దారులు విగ్రహాలను దాదాపు లక్షరూపాయలకు అమ్ముతున్నప్పటికీ,ఇక్కడ వారు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. ప్రొద్దుటూరులో ఇంత దోపిడీ జరుగుతున్నా సేల్స్ టాక్స్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కొంతమంది అయితే విగ్రహాలు తరలించేందుకు రవాణాకు వీలుగా ఉండాలని,అక్కడ ఉన్న కాలువను సైతం పూడ్చేసి వ్యాపారం చేస్తున్నారంటే ఇక అర్థం చేసుకోవాలి అధికారులు ఎంత మామ్ముళ్ల మత్తులో ఉన్నారని, ఈ విషయంపై ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ ను వివరణ కోరగా ఆయన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీ చేయకూడదు అని అంటున్నారు తప్ప,విగ్రహ తాయిరీదారులపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వేచి చూడాలి మరి దీనిపై కలెక్టర్ స్పందిస్తారా లేదా అని తెలియాల్సి వుంది.

# 'వక్ఫ్' పరిరక్షణకు.. ప్రజా ఉద్యమం..!

-ముస్లిం సంఘాల ప్రకటన..

- చట్ట సవరణలు అడ్డుకుంటాం..

-త్యాగాలకు వెనుకాడం..

- ఎన్నార్సీ,సీఏఏ.. తరహా ఉమ్మడి కార్యచరణ..

-లౌకిక పార్టీలతో ఐక్య వేదిక నిర్మాణం..

-విజయవాడలో త్వరలో భారీ సభ..





సూర్యవాస్తవం, ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి:
వక్ఫ్ భూములు నిర్వీర్యం చేసేందుకు రహస్య కుట్ర జరుగు తుందని, సవరణల పేరుతో కేంద్ర సర్కార్ వక్ఫ్ ఉనికికి విఘాతం కలిగిస్తుందని పలు ముస్లిం సంఘాలు, వాటి ప్రతినిధులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వక్ఫ్ చట్టంలో వీసా మెత్తు సవరణలను ముస్లిం సమాజం అంగీ కరించదని స్పష్టం చేశారు. ఏపి ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్య ర్యంలో విజయవాడలో ని బాలోత్సవ భవన్ లో ఆదివారం పలు ప్రాంతాల ముస్లిం సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ముస్లిం మేధావులు, ఆలోచనా పరులు, న్యాయవాదులు, వైద్యులు, వ్యాపార ప్రముఖులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా చై తన్య కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు వివిధ సంఘాల నేతలు తెలిపారు. రాష్టంలోని ముఖ్యపట్టణాల్లో , నగరాల్లో వక్ఫ్ సవరణ లపై అవగాహన సద స్సులు చేపట్టి.. ఎన్నార్సీ, సీఏఏ తరహాలో ప్రజా ఉద్యమాల నిర్వహణకు సన్నాహాలు చేపడు తున్నట్లు వారు తెలిపారు. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్య టనలు జరిపి, ముస్లిం సంఘాల సంయుక్త ఆమోదంతో రాష్ట్ర స్థాయి 'వక్ఫ్ సంరక్షణ సమితి' ఏర్పాటు చేయనున్నట్లు హాజరైన సంఘాల నేతలు ప్రకంటించారు.

**వక్ఫ్ అంటే అల్లాహ్ భూమి:**
వక్ఫ్ భూములు అంటే అల్లాహ్ భూములని, వీటి సక్రమ వినియోగం ద్వారా ముస్లిం సమాజ వ్యక్తులకు ప్రయోజనం చేకూరాలని, వీటిని కొనటం అమ్మటం నేర మని, అల్లా ఆస్తిని కాపాడుకోవటం ముస్లింల బాధ్యత తో పాటు తక్షణ కర్తవ్యం అని ప్రారంభ ఉపన్యాసం చేసిన ప్రముఖ ధార్మిక పండి తులు ముఫ్తి షాబాన్ వెల్లడించారు. ముస్లిం సమాజం తమ ధన, ప్రాణ రక్షణకు త్యాగాలు చేయాలని పిలు పిచ్చారు. ముస్లిం పూర్వికులు దానంగా ఇచ్చిన భూములను కాపా డుతూ.. లీజుల ద్వారా వచ్చే ఆదా యంలో ప్రజలకు సేవచేయటమే వక్ఫ్ బోర్డు ప్రధాన లక్ష్యం అని.. వక్ఫ్ భూముల రక్షణ ప్రజా ఉద్యమల్తోనే సాధ్యమవుతుందని ఎం.హెచ్.పీ.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఖాజావాలి తెలిపారు. రాజకీయ పార్టీలకు వారి వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ, లావాదేవీలు ఉంటా యని, ముస్లిం సమాజం రాజకీయ పార్టీలను నమ్మి వక్ఫ్ విషయంలో మరో మారు మోస పోకూడదని రాజకీయ అవాజ్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ చిస్తీ అన్నారు. ఇప్పటికైనా ముస్లిం సమాజం అప్రమత్తంగా ఉండాలన్నారు.. సిక్కు సామాజిక వర్గ ప్రతినిధి హరిమనీందర్ సహానీ మాట్లాడుతూ వక్ఫ్ పై కేంద్ర సర్కార్ ఏకపక్ష దాడికి దిగిందని ఆవేదన చెందారు. ధార్మిక సంస్థల్లో ప్రభుత్వాల జోకం ఉండరాదని, ఇది లౌకిక వాదం పై దాడి అన్నారు. కేవలం వక్ఫ్ సవరణలను కోరుతున్న కేంద్ర సర్కారు.. ఇతర మత సంస్థల జోలికి ఎందుకు వెళ్లడం లేదని సహాని ప్రశ్నించారు. ముస్లింలనే లక్ష్యం గా చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

వక్ఫ్ బోర్డ్ పూర్తిగా స్వయం ప్రాతిపత్తి కలిగినటువంటి సంస్థ అని ఇది పూర్తిగా సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ నియమ నియమావళి ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, బోర్డు పర్యవేక్షణలో యథావిధిగా కొన సాగాలని ముస్లిం జేఏసీ కన్వీనర్ షేక్ మునీర్ అన్నారు. సామాజిక వేత్త సయ్యద్ రఫీ మాట్లాడుతూ ముస్లిం సమాజం వక్ఫ్ పరిరక్షణ విషయమై మరింత చైతన్య వంతంగా వ్యవ హరించాలన్నారు. 'వక్ఫ్' విషయమై వ్యూహా త్మకంగా వ్యవ హరిం చాలి , రాజకీయ పార్టీలు సహకరించే విధంగా కార్యచరణ ఉండాలన్నారు.

ముస్లిం పూర్వీకులచే దానంగా సంక్రమించిన వక్ఫ్ భూముల స్వభావాన్ని, మార్చటం కుదరదని.. దేని నిమిత్తం దాన కర్తలు.. దానం చేసారో.. ఆ అవసాలకు మాత్రమే వక్ఫ్ ఆదాయాన్ని విని యోగించాలని పలువురు సూచించారు.

పేదలకు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలకు, మరియు అనాథల విద్య, వైద్య సంక్షేమం వక్ఫ్ సంస్థల ద్వారా జరగడం లేదని, వక్ఫ్ ట్రస్టీలు, సంస్థలు అంతర్గత లోపాలను సవరించుకొని వక్ఫ్ ఆశయాలను నెరవేర్చాలని పలువురు కోరారు. 'వక్ఫ్' సవరణ చట్టానికి పార్లమెంటులో వైసీపీ వ్యతిరేకించడం పై ఆ పార్టీ వైద్య విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ మహబూబ్ షేక్ హర్షం వ్యక్తం చేశారు. అందుకు పార్టీ అధినేత వై.ఎస్. జగన్ కు ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కె9 టీవీ అధినేత ప్రముఖ బిల్డర్ షేక్ కరీముల్లా మాట్లాడుతూ వక్ఫ్ భూముల్లో ముస్లిం సమాజానికి అభివృద్ధి పథం లో నడిపే విద్యా సంస్థలు, మైనార్టీ స్టేటస్ యూనివర్సిటీలను ప్రభుత్వాలు నెలకొల్పా లని కోరారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు, ప్రస్తుత ఐటీ మంత్రి , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. ఇటీవలి ఎన్నికలో ముస్లింల ప్రయోజనాల విషయంలో బీజేపీ సర్కారు తో రాజీ పడబోమని భరోసా ఇచ్చారని.. ఆ హామీ కార్యరూపం దాల్చే విధంగా ముస్లిం నేతలు అధిష్టానాన్ని ఒప్పించాలని కోరారు. ఎం.యు.ఎఫ్ నేత హాబీబుర్రహిమాన్ మాట్లాడుతూ ముస్లిం వక్ఫ్ ను ప్రభుత్వాలు తమ స్వార్థం కోసం అనేక మార్లు ఇష్టారీతిన సవరణలు చేసి, వక్ఫ్ స్వరూపాన్ని మార్చాయని గుర్తు చేశారు. ముస్లిం సమాజం ఇకనైనా కళ్ళు తెరవక పోతే వక్ఫ్ మొత్తం తుడిచిపెట్టుకుని పోతుందన్నారు. ముస్లిం అడ్వొకేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్, సహాయ కార్యదర్శి షేక్ ఖలీలుల్లా.. మాట్లాడుతూ వక్ఫ్ చట్టం పూర్వపరాలు వివరించారు. 40 సవరణల ద్వారా వక్ఫ్ యాక్టు కు జరగనున్న నష్టాన్ని వివరించారు. వందల సంవత్స రాలుగా ఉన్న మసీదులు దర్గాలు, పీర్ల చావిడీలు. సంభందించిన పేపర్లు టైటిల్ డీడ్ ద్వారా సదరు ఆస్తిని నిరూ పించుకోవాలని కొత్త చట్టం ప్రతిపాదిస్తుందని, 1954 లో పురాతనమైన భూములు సర్వే చేసి ఈనాం ఫెయిర్ రిజిస్టర్ అడంగల్ కాపీలలో వక్ఫ్ బోర్డు గెజిట్లలో .. అలాగే ప్రభుత్వ గజిట్లో పొందుపరిచారని.. 1995 లో 2013 లో కూడా కొన్ని సవరణలు చేసారని ఈ సమావేశంలో వక్తలు గుర్తుచేశారు. అసాధ్యమైన సవరణ అంశాలను తెరపైకి తెచ్చి కేంద్ర సర్కార్.. ముస్లిం సంస్థల భూములు, ఆస్తులు మసీదులు.. దర్గాలు ఈద్గాల ఉనికికే ప్రమాదం తెనున్నదని.. వీటిని రాజకీయ కుట్రల నుంచి కాపాడు కోవాల్సిన బాధ్యత ముస్లిం సమాజం పై ఉందని ముస్లిం జేఏసీ కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ పలు కార్యచరణ.. ప్రతి పాదనలు చేయగా సమావేశం ఆమోదించింది. వక్ఫ్ ఉద్యమాన్ని రాష్ట్రంలో బలపరిచే బాధ్యతను , వివిధ పార్టీల ముస్లిం నాయకులు, ఉలేమాలు జమాత్ పెద్దలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయ పడింది. అందుకు గాను అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో.. ముస్లిం పెద్దలతో, వివిధ జమాతుల బాధ్యులతో విజయవాడలో ఓ పెద్ద బహిరంగ సభను త్వరలో నిర్వహించి 'వక్ఫ్' పరిరక్షణ డిమాండ్ ను విస్తృతంగా ముస్లిం జనసము దాయం లోకి తీసుకువెళ్ల నున్నట్లు నిర్వాహకులు తేపిపారు. ఇంకా ఈ సందర్భంగా ముస్లిం సంక్షేమ సమితి అధ్యక్షులు ముక్తార్ ఆలీ, ముస్లిం హక్కుల సమితి అధ్యక్షులు నాగుల్ మీరా, అంజుమన్ ఏ ఇస్లామీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్.. టైర్ మార్కెట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాబా సాహెబ్,మొహమ్మదీయ సొసైటీ అధ్యక్షులు ఇర్ఫాన్ , మసీదు కమిటీ ట్రెజరర్ అన్వర్ ,ముస్లిం వెల్ ఫేర్ అసోసియేషన్ అ డ్వైజర్ కరీముల్లా, సీనియర్ జర్నలిస్ట్ షఫీ అహ్మద్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు.

# నేడు దేశవ్యాప్తంగా డాక్టర్లు నిరసన




**మొదటిపేజీ తరువాయి..**

డెడ్ లైన్ ను కూడా విధించింది. ఈలోగా చర్యలు తీసుకోని యెడల ఆస్పత్రుల్లో సేవలను నిలిపివేస్తామంటూ హెచ్చరించిన విషయం తెలిసిందే. దౌర్జన్యాలకు గురైన తమ వారికి న్యాయం చేయాలని పేర్కొన్నది. దీనికి రాజకీయ రంగు పులిమి ప్రతికూల కోణంలో చూడొద్దంటూ స్పష్టం చేసింది. అన్ని వర్గాలవారు తమ నిరసనకు మద్దతు తెలపాలని కోరింది. అయితే, కోల్‌కతాలో ఓ జూనియర్ వైద్యురాలు దారుణ హత్యకు గురయ్యారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెకండీయర్ చదువుతున్న ఆ జూనియర్ డాక్టర్ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆసుపత్రి సెమినార్ హాలులో శవమై కనిపించారు. ఆమె నోరు, కళ్లతోపాటు ఇతర భాగాల నుంచి రక్తస్రావం అయినట్లు పోస్టుమార్టమ్ రిపోర్టులో తేలింది. శరీరంపై వివిధ చోట్ల గాయాలు కూడా కనిపించినట్లు అందులో పేర్కొన్నారు. ఆమెపై హత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టమ్ నివేదిక తేల్చింది. మరోవైపు ఈ కేసులో పోలీసులు ఓ పౌర వాలంటీర్ ను అరెస్ట్ చేశారు. హత్యా స్థలంలో దొరికిన ఓ బ్లూటూత్ ఆధారంగా అతడిని అదుపులోకి తీసుకుని హంతకుడిగా నిర్ధారించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆసుపత్రిలో ఉద్యోగుల రక్షణపై ఆందోళన వ్యక్తమవుతున్నది.

# ప్రభుత్వ పతనానికి అమెరికానే కారణం

**మొదటిపేజీ తరువాయి..**

ఇప్పటికే చాలామంది అమాయక విద్యార్థులు చనిపోయారు. విద్యార్థులు మృతదేహాలపై అధికారంలోకి రావాలని అనుకుంటున్నారు. కానీ దీనికి నేను అనుమతించలేదు. నాదేశ ప్రజలను అభ్యర్థిస్తున్నా. సెయింట్ మార్టిన్ దీవి సార్వభౌమాధికారాన్ని అమెరికాకు అప్పగించి..బంగాళఖాతంలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చింటే ఇప్పటికీ అధికారంలో ఉండగలిగేదాన్ని.' అని షేక్ హసీనా అన్నారు. 'నేను బంగ్లాదేశ్ లోనే ఉంటే ఇంకా చాలామంది ప్రాణాలు పోయేవి. దేశ ప్రజల ఆస్తులు, మానవ వనరులు మరింత దెబ్బతినేవి. మీరు మీ ఓటుతో నన్ను ఎన్నుకోవడంతోనే ప్రధానిగా నియామకమయ్యాను. ఎప్పటికీ మీరే నా బలం. కానీ నా పార్టీ అవామీ లీగ్ కు చెందిన నాయకులు కొంతమంది హత్యకు గురయ్యారు.ఇళ్లను సైతం తగలబెట్టారని వార్తలు వచ్చాయి. నా గుండె రోధిస్తుంది. మళ్లీ మీరు అనుమతితో త్వరలోనే తిరిగి వస్తా. బంగ్లా ప్రజల భవిష్యత్తు కోసం అల్లాను ప్రార్థిస్తున్నా. నా తండ్రి దేశం కోసం ప్రాణాలు అర్పించారు.' అని షేక్ హసీనా భావోద్వేగానికి గురయ్యారు.

బంగ్లాదేశ్ సంక్షోభం రోజురోజుకీ ముదురుతూనే ఉంది. తాజాగా లక్షలాది మైనారిటీ ప్రజలు ముఖ్యంగా హిందువులు బంగ్లాదేశ్ రాజధాని ఢాకా, చిట్టగాంగ్ నగరాల్లో శనివారం రోడ్లపై నిరసన చేశారు. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం వదిలి వెళ్లిపోయిన తరువాత బంగ్లాదేశ్ లో విద్యార్థుల ముసుగులో అల్లరిమూకలు అరాచకం సృష్టిస్తున్నాయి. ప్రతినాయకులు, హిందూ ప్రజలపై దాడులు చేయడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం గత వారం రోజులుగా జరుగుతూనే ఉంది. ముఖ్యంగా మైనారిటీ ప్రజల ఇళ్లపై.. హిందువుల దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. మొత్తం 52 జిల్లాల్లోని హిందువులు, క్రిస్టియన్లు, బౌద్దులపై 205 హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఈ దాడుల్లో కొంతమంది చనిపోయారని.. వందలమందికి తీవ్ర గాయాలయ్యాయని సమచారం. చనిపోయిన వారిలో ఇద్దరు షేక్ హసీనా పార్టీకి చెందిన హిందూ నాయకులు ఉండడం గమనార్హం. ఈ దాడులకు వ్యతిరేకంగా.. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ప్రధాన రహదారులపై హిందువులు నిరసనలు చేశారు. కొంతమంది ముస్లింలు, క్రిస్టియన్లు, బౌద్ధులు కూడా హిందువులకు మద్దతుగా ఈ నిరసనల్లో పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

### అరవింద్ మృతి పార్టీకి తీరని లోటు

గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం అనంతపురం జిల్లా)
గుంతకల్ పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అరవింద్ గత వారం నుండి కిడ్నీ మరియు హార్ట్ ఇన్ఫెక్షన్ తో తీవ్రమైన ఇబ్బంది పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఆదివారం అరవింద్ తన తుది శ్వాస



విడిచారు విషయం తెలుసుకున్న గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అరవింద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అధైర్పడకండి మీకు మీమున్నామని భరోసా ఇచ్చి తనవంతుగా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో లింగన్న .మహాలక్ష్మి , మాజీ కౌన్సిలర్ రంగన్న .వాల్మీకి శివాగారు, హాజరయ్యారు.

## ఎంహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులుగా ఓబుళప్ప

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
మాదిగ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యనమల ఓబుళప్ప రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు నియమించారు. ఆదివారం స్థానిక ఎంహెచ్ పిఎస్ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుతునితో పాటు పలువురి ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటి చైర్మన్ పారా వరప్రసాద్, న్యాయ సలహాదారులు లబ్బే ముత్యాలప్ప, రాష్ట్ర కార్యదర్శి సిబి జగదీష్, జిల్లా యువసేన అధ్యక్షులు జిమ్ము కుళ్లాయప్ప, అనంతపురం అర్బన్ అధ్యక్షులు దొడ్డి ఈశ్వరయ్య లను ఎన్నుకున్నారు.



సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను స్వాగితించారు. తక్షణమే రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయలని తీర్మానం చేశారు. ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ , బెస్ట్ అవైరబుల్ పథకం,విదేశీ ఉచిత విద్య కొనసాగించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎస్సీ కారోరేషన్ నిధులు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ ఎస్ పి పోతులయ్య, చిన్న గంగన్న, ఆరమూరు ఎంపిటిసి ఓబిలేసు, పెద్దన్న, జయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## షేక్ నజ్మా సంజీద్ కి డాక్టరేట్ ప్రదావం



తిరుపతి సూర్య వాస్తవం:
శ్రీపద్మావతి మహిళ యునివర్సిటి హొంసైన్స్ విభాగ పరిశోధకురాలు షేక్ టి.నజ్మా సంజీద్ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆమె లోన్లీనెస్, సోషియల్ ఐసోలేషన్ అండ్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ అమాంగ్ ఎల్డర్లి అంశం పై రిడైర్డ్ ప్రొఫెసర్ ఇ.మంజువాణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేసినట్లు పీఆర్వో డాక్టర్ ఎన్.రజనీ తెలిపారు. ఈ సందర్భంగా షేక్ టి.నజ్మా సంజీద్ ను అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## సిఐ ని సన్మానించిన ట్రస్ట్ సభ్యులు

హిందూపురం టౌన్ ఆగస్టు 11. (సూర్య వాస్తవం):



హిందూపురం 1వ పట్టణ పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సిఐ రాజగోపాల్ నాయుడు కు. అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ట్రస్టు సభ్యులు మర్యాదపరంగా కలిసి స్వాగతం పలికి వారిని సన్మానించారు. సిఐ రాజగోపాల్ నాయుడు ట్రస్ట్ సభ్యులతో మాట్లాడుతూ మీ ట్రస్ట్ ద్వారా ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు.

## ఏపీలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీ ఏర్పాటు?

కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర కీలక విషయాలను వెల్లడించారు. కృష్ణా జిల్లాలోని గిలకలదిండిలో ఉన్న ఫిషింగ్ హార్బర్ పనులను కేంద్ర



పర్యావరణ, మత్స్యశాఖ అధికారుల బృందం ఆదివారం పరిశీలించింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర పలు విషయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆక్వా, మత్స్య పరిశ్రమ సమస్యల గురించి కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. మడ అడవుల పెంపకానికి సహకరించాలంటూ వారిని కూడా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మచిలీపట్నంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిని ఏర్పాటు చేయాలంటూ కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి వివరించారు. సముద్ర తీరం వెంబడి జాతీయ రహదారిని నిర్మించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరుతామంటూ మంత్రి చెప్పారు. మచిలీపట్నం %-% రేపల్లె మార్గాలను కలపాలంటూ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్తామంటూ ఆయన పేర్కొన్నారు.

# సూర్య వాస్తవం ఎఫెక్ట్... | ఆప్కాస్ ఉద్యోగుల విలీనం

### యంత్రాంగం అవినీతిలో లీనం

**సూర్య వాస్తవం దినపత్రికకు స్పందించి విచారణ జరపాలని విజిలెన్స్ కు అదేశించిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి.ఎస్.వి.ఎల్ నరసింహం**

**164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లో కనీస విద్యార్హత , ఆర్డర్ కాపీలు, రోస్టర్ పాయింట్లు లేని వైనం.**

**- వీరిలో 30 మంది ల్యాబ్ అసిస్టెంట్లను ల్యాబ్ టెక్నీషియన్లు గా చూపించి కాంట్రాక్ లోకి విలీనం చేయాలని డైరెక్టర్ కు తప్పుడు నివేదికలు**

**తప్పుడు సదరం సర్టిఫికెట్ల అవినీతిలో వీరిలో కొందరు చేతివాటం.**

**- రక్త పరీక్షల కొరకు అక్రమంగా బయట ల్యాబ్ లకు రక్త నమూనాలు పంపడంలో వీరి పాత్ర కీలకం.**

**- పట్టించుకోని ఆసుపత్రి మరియు కళాశాల యంత్రాంగం**

అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం) అనంతపురం జిల్లా:
అనంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆప్కాస్ లోకి విలీనం చేసిన ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాల జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ వైద్య కళాశాల లో స్టోర్ కీపర్లు , ల్యాబ్ టెక్నీషియన్ ( ల్యాబ్ అసిస్టెంట్లు) సిబ్బంది , రికార్డు అటెండర్ , స్వీపర్స్ , వంటి మొదలగు 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు వీరిలో 30 మంది ల్యాబ్ టెక్నీషియన్ ( ల్యాబ్ అసిస్టెంట్లు) ను కాంట్రాక్టు లోకి విలీనం చేయాలని తప్పుడు నివేదికలతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం కు పంపించడం జరిగింది. దీనిపై డి ఎం ఈ డా. నరసింహం స్పందించి విచారణ జరపాలని విజిలెన్స్ కు ఆదేశాలు జారీ చేశారు.త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. ఇది ఇలా వుండగా ఇటీవలే జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ కూడా దీనిపై విచారణ జరపాలని ఆదేశించడం తెలిసి%శీ%దే. గత ప్రభుత్వ హయం లో ఆప్కాస్ లోకి విలీనం చేసే ప్రక్రియలో ప్రభుత్వ నియమాలు మరియు ఆప్కాస్ నియమాలు ఉల్లంఘించి రోస్టర్ పాయింట్లు మరియు ఆర్డర్ కాపీ లు , సంబధిత విద్యార్హత లు , లోకల్ స్టడీ సర్టిఫికెట్లు పత్రాలు , లేకుండా అనధికార వ్యక్తులకు అడ్డగోలుగా కాసులకు కక్కుర్తిపడి ఆప్కాస్ లోకి విలీనం చేయడం జరిగింది. 30 మంది ల్యాబ్ అసిస్టెంట్లను ల్యాబ్ టెక్నీషియన్ లు గా మార్చి ఆప్కాస్ లోకి విలీనం చేయడం జరిగింది . ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులలో కొందరు స్టోర్ కీపర్ ,క్యాడర్ కలిగిన ఉ


Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
Date: 05/08/2024
గౌరవనీయులైన DME గారికి నమస్కరించి తెలియజేస్తున్నాను.
అయ్యా..!
విషయం : ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో పనిచేస్తున్న 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు యొక్క విలీనం లో కొంత మంది కి ఆర్డర్ కాపీ లు విద్యార్హతలు లేకుండా విలీనం అక్రమాల పై విచారణ జరపాలని వినతి.
ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం పరిధి లో పని చేస్తున్న 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్టోర్ కీపర్స్, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్స్, డేటా ఎంట్రీ ఉద్యోగుల లో చాలా మంది ఉద్యోగుల కు విద్యార్హత పత్రాలు లేవు మరియు గతంలో కూడా ఔట్ సోర్సింగ్ విధానం లోకి (ఆప్కాస్) కి విలీనం చేసేటప్పుడు ఎటువంటి విద్యార్హత , స్టడీ సర్టిఫికెట్లు, రోస్టర్ పాయింట్లు , లోకల్ సర్టిఫికెట్లు, మరియు ఎటువంటి ఆర్డర్ కాపీ లు లేకుండా ఔట్ సోర్సింగ్ లోకి విలీనం చేశారు. మెడికల్ కళాశాల లో పనిచేసే మినిస్టీరియల్ సిబ్బంది , క్లారికల్ సిబ్బంది కి లక్షల్లో ముడుపులు చెల్లించి ఎటువంటి పరిశీలన లేకుండా ప్రభుత్వ నియమాలు మరియు అవుట్సోర్సింగ్ నియమాలకు విరుద్ధంగా ఔట్ సోర్సింగ్ లోకి కొంత మంది ని విలీనం చేయడం జరిగింది. లక్షల్లో
INWARD 5 AUG 2024

ద్యోగులు నకిలి సధరం సర్టిఫికేట్ ఇప్పించడం లో ఆసుపత్రిలో జరిగే అక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరిలో కొంత మంది ల్యాబ్ టెక్నీషియన్ లు రక్త నమూనాలు ప్రయివేటు ల్యాబ్ లకు పంపి సొమ్ము చేసుకుంటున్నారు . ఆసుపత్రి మరియు కళాశాల యంత్రాంగం కూడా వీటిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గతం లో వున్న కళాశాల సిబ్బంది అవకతవకలు పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమాలపై రోజులు గడుస్తున్నా విచారణ ( వెరిఫికేషన్), పై కళాశాల యంత్రాంగం నుండి సరైన


GOVERNMENT OF ANDHRA PRADESH
From, Dr.S.Manikhya Rao,M.D. A.D.M.E/Principal, Govt. Medical College, Ananthapuramu
To, The Director of Medical Education, Old Govt. General Hospital compound, Near RTC Busstand, Hanuman Peta, Vijayawada.
Rc.No.Spl/E5/GMC/ATP/2021, Dt.  .07.2024
Sir,
Sub:- GMC, Ananthapuramu – Lab Technicians on Outsourcing basis of Govt. Medical College, Ananthapuramu have requested to treat their services on Contract Basis and enhance Remuneration as per G.O.Ms No. 27 – The representation - Submitted - Regarding.
Ref:- 1. Representation Dt. 19.01.2022 of Director of Medical Education (D.M.E.) Lab Technician's Welfare Association Ananthapuramu.
2. This office Rc.No.Spl/E5/GMC/ATP/2022, Dt.22.01.2022,2021 and also submitted the Note to DME, A.P., Vijayawada vide "E-Office No. 375142".
3. Rc no 2/D.M.E./Outsourcing –ATP/2022 dt 09.05.2022 of the D.M.E.A.P addressed to the Principal Secretary.
4. Computer 1672073/P2/2023 Dt 09.02.2023 of the DME AP, Vijayawada.
&&&
1.With the reference to the letter 4th cited, I am to submit that the D.M.E. Lab Technician Employees Union, Anantapuramu have represented that there are 35 No's of Lab Technicians working on Outsourcing basis in Govt. Medical College, Ananthapuramu since 21 years with a consolidated Pay of Rs. 17,500/- pm, as per GO Ms No. 151 dated 08.08.2016. Recently Lab Technicians were newly recruited On Contract Basis and being paid salary as per G.O No. 27 HM & FW (G1), Dt.16.03.2018 with a salary of Rs. 28,000/- pm vide reference 1st cited (Copy Enclosed)
2.Further, they have submitted difference of remuneration for Lab Technicians in different institutions as follows.

| Name of the Institution | Designation | Remuneration to Outsourcing Staff as per (GO Ms No. 151, Fin (HR-I Plg & Policy), Dept, Dt. 08.08.2016 | Remuneration as per G.O. Ms.No.63, dt.10/06/2020 | Remuneration as per GO Ms No. 7 (HR-I-PLG & Policy) Dept Dt.17.01.2022 | Remuneration to contract staff as per G.O.Ms.No 5 Fin (HR.I -Plg) & Policy) Dept Dt 17.01.2022 |
|---|---|---|---|---|---|
| Govt. General Hospital, Ananthapuramu | Lab Technicians working on contract basis | -- | -- | -- | Rs. 32,670/- P.M |
| Govt. Medical College, Ananthapuramu | Lab Technicians working on out sourcing | Rs. 17,500/- P.M | -- | Rs. 21,500/- P.M | -- |

నివేదికలు నేటి వరకు వెలువడలేదు. కళాశాల సిబ్బంది తీరు చూస్తుంటే లక్షల్లో ముడుపులు ముట్టచెప్పినట్లు అనుమానాలు వ్యక్తం.ఉద్యోగుల అక్రమ ఆప్కాస్ విలీనం పై తప్పులను సరిచేయకుండా అక్రమాల పై సరైన విచారణ జరపకుండా 164 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు(ల్యాబ్ టెక్నీషియన్ మరియు స్టోర్ కీపర్లు ను కాంట్రాక్ట్ పద్ధతిలో కి విలీనం చేయాలని తప్పుడు ఫైల్ లు సిద్ధం చేయడం లో నిమగ్నం అయినట్లు తెలుస్తోంది. వీటిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరసింహం దృష్టికి రావడం తో విచారణ జరపాలని విజిలెన్స్ కు ఆదేశాలు జారీ చేశారు.

## తుంగభద్ర జలాశయం భద్రతపై పటిష్ట చర్యలు తీసుకోవాలి

– సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

నార్పల సూర్య వాస్తవం: ( అనంతపురం జిల్లా)
తుంగభద్ర జలాశయం భద్రతకు కోసం కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకొని సాగునీరు త్రాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ డిమాండ్ చేశారు. తుంగభద్ర డ్యాం 19వ గేటు శనివారం అర్ధరాత్రి కొట్టుకపోవడంపై సిపిఎం జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. తుంగభద్ర జలాశయం 96యేళ్ళ చరిత్రలో మొట్టమొదటిసారి గేటు కొట్టుకుపోయిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ విమర్శించారు. తుంగభద్ర జలాశయం భద్రతపై కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వాలు తక్షణం సమీక్షించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలన్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల టిబి డ్యాం కు నీటి ప్రవాహం భారీగా పెరుగిందన్నారు. ఇప్పటికే ప్రతిరోజు లక్ష క్యూసెక్కుల నీరు తుంగభద్ర జలాశయం నుంచి కిందకు నదికి వదులుతున్నారన్నారు. ఈ నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం మన రాష్ట్రంలో లేకపోవడంతో అత్యధిక నీరు సముద్రంలో కలిసిపోతున్నది. గత మూడు సంవత్సరాల క్రితం కూడా ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకవైపు జిల్లాలో వర్షాలు లేక అత్యధిక సాగుభూములు బీడుగా మారుతుంటే మరోవైపు జలాశయంలో ఉన్న నీటిని సక్రమంగా ఉపయోగించుకునే పరిస్థితి లేకపోవడానికి మన రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. వరద కాలువను నిర్మించాలని తద్వారా




జలాశయం నుండి వచ్చే అదనపు నీటిని కింది భాగంలో ఉన్న అనంతపురం జిల్లా అభివృద్ధికి ఉపయోగించాలని చాలా కాలంగా జిల్లా ప్రజలు కోరుతున్న ప్రభుత్వాల్లో కనీస చలనం లేదన్నారు. కరువుకు ప్రకృతిని కారణంగా చూపే నాయకులు వరదనీరు సముద్రం పాలు కావడానికి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వరద కాలువ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు, హెచ్ఎల్సీ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర జలాశయం లో కొట్టుకుపోయిన 19వ గేటు ను వీలైనంత త్వరగా పునర్నిర్మాణం చేసి నీరు వృధా కాకుండా చూడాలని ఆయన తుంగభద్ర జలాశయం అధికారులను కోరారు.

## విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండండి: బిఎస్ఐ రాజశేఖర్ రెడ్డి

నార్పల సూర్య వాస్తవం:( అనంతపురం జిల్లా)
ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యార్థి దశలో ఎలా ప్రవర్తిస్తున్నారు అనే విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులను హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు విద్యార్థుల ప్రవర్తన, వారి క్రమశిక్షణ పట్ల తల్లిదండ్రులకు విద్యార్థులను ఎలా పెంచాలి ఎలా బడికి పంపించాలనే విషయాలపైన అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం పాఠశాల నుండి వచ్చిన తర్వాత విద్యార్థులను బయట తిరగనీ యరాదన్నారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడంతోపాటు ఆ వాహనాలు సీజ్ చేయబడతాయన్నారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించినా, ఆడపిల్లల పట్ల అనుచితంగా ప్రవర్తించినా అలాంటి ఫిర్యాదులు పాఠశాల యాజాన్యం నుండి వస్తే వారికి టీ.సీలు ఇచ్చి ఇంటికి పంపివేయబడతారన్నారు. మరే ఇతర పాఠశాలల్లో చేర్చుకోకుండ చర్యలు తీసుకోబడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతటివారైనా అందరికీ ఒకే విధంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి అలవాట్లు చేసుకుంటున్నారు, దుర్వ్యసనాలకు పాల్పడుతున్నారా అనే విషయాలపై పూర్తి స్పృహ కలిగి ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు వారి కదలికలపై దృష్టి సారిస్తూ ఉండాలన్నారు. పిల్లలకు ఫోన్ లు ఇవ్వడం, పర్సనల్ కంప్యూటర్లు ఇవ్వడం చేయరాదన్నారు. ఇవ్వాల్సిన పరిస్థితులు వస్తే వాటి వినియోగం పై పూర్తి నిఘా ఉంచాలన్నారు. పిల్లలు ధరించే దుస్తులు, హెయిర్ కటింగ్ పై శ్రద్ధవహించాలన్నారు. పాశ్చాత్య సంస్కృతులకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలు చేస్తున్న



స్నేహాలపై , స్నేహితుల అలవాట్లపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శారీరకశ్రమ అందించే క్రీడలకు ప్రోత్సహించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీ పిల్లలు చెడు వ్యసనాలకు తాగుడు, మత్తు మందులు, క్రికెట్ బెట్టింగ్ పేకాట, అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. జాగ్రత్తలు వహించి మీ పిల్లలను ఒక కంట కనిపెట్టలన్నారు. పిల్లలను ప్రేమగా చూసుకోవడం మంచిదే కానీ అతి ప్రేమతో వారిని మొండి వారిగా తయారు చేయడం వల్ల సమస్యలు ఎదురవుతాయన్నారు. మొక్కై వంగనిది మానై వంగదని తల్లిదండ్రులు గమనించాలని ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. చదివే వయసులో చెడుసావాసాలకు దూరంగా ఉంచి వారి భావితరాలను బాగుపరిచే విధంగా తల్లిదండ్రుల పెంపకం ఉండాలని ఎస్ఐ హితవు పలికారు.

## శభాష్ పోలీస్..

**48 గంటల్లో చోరీ కేసు ఛేదించిన పోలీసులు: నిందితుడు అరెస్ట్**

**ఒకటి ఎల్ఈడి టీవీ, ఒక ఇన్వర్టర్,ఒక బ్యాటరీ స్వాధీనం..**

**డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు బృందాన్ని అభినందించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న**

అనంతపురం (సూర్య వాస్తవం):
పెనుగొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐ యుగంధర్ ఎస్ఐ లు రాజేష్, రంగడు యాదవ్, బృందాలుగా ఏర్పడి చోరీ కేసును 48 గంటల్లో ఛేదించారు.
చోరీకి పాల్పడిన ఒకరిని అరెస్టు చేసి రూ.15 లక్షలు పైగా విలువగల ఒక కారు ఎల్ఈడి టీవీ, ఒక యూపీఎస్ ఇన్వర్టర్, మరియు ఒక బ్యాటరీ బ్యాటరీ స్వాధీనం చేసుకున్నారు. పెనుగొండ డిఎస్పి శ్రీనివాసులు, గోరంట్ల సిఐ శేఖర్, పెనుకొండ సిఐ యుగంధర్ తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.



పోయిన సొత్తు ..
ఒక కియా క్యారాన్స్ కారు, (విలువ సుమారు 14, 70, 000/-) 2 ఎల్ఈడి టివిలు , 2 ఇన్వర్టర్ యుపిఎస్, 3 బ్యాటరీస్ (విలువ సుమారు 80,000/- ) నేరము జరిగిన దినము.:8-8- 2024 రాత్రి , నేరము జరిగిన దినము:20-7- 2024 రాత్రి

నేరము జరిగిన స్థలం:
గోరంట్ల మండలం, మిషన్ తాండ సమీపాన గల కుబేర హిల్స్, కొరియన్ హొటల్ గురువారము రాత్రి గుర్తు తెలియని దుండగులు, నేరస్థలం నుండి కీయా కారుని దొంగలించడం జరిగింది, హొటల్ మేనేజరు అయిన శ్రీకాంత్ నాయక్ ఫిర్యాదు మేరకు నిన్నటి దినము అనగ 10.08.2024 వతేదీన గోరంట్ల పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు, పెనుకొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పర్యవేక్షణలో గోరంట్ల ఇంచార్జ్ సీఐ యుగంధర్, పెనుకొండ ఎస్.ఐ రాజేశ్, కీయా ఎస్.ఐరంగడు యాదవ్, గోరంట్ల ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెచ్. సీ. -రామ నాయక్ సోమందేపల్లి హెచ్.సీ ఆదినారాయణ, సిబ్బంది గంగాధర్, దస్తగిరి, వెంకటేష్, వసంత నాయక్ లు బృందాలుగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు గోరంట్ల- చిలమత్తూరు సరిహద్దు గ్రామమైన శెట్టిపల్లి గ్రామ సమీపములో పెద్దమనుషుల సమక్షములో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముద్దాయి అయిన వడ్డే రమేష్, వయసు 36 సం తండ్రి లేట్ చిన్న నారాయణప్ప, రామన్నపల్లి గ్రామము గోరంట్ల మండలం దొంగలించబడిన కియా కారులో వస్తుండగా అరెస్టు చేసి అతని వద్ద ఒక ఇన్వర్టర్-యుపిఎస్, ఒక బ్యాటరీ, ఒక ఏం.ఐ కంపెనీ చెందిన 32 ఇంచుల ఎల్ . ఈ.డి లను స్వాదినము చేసుకోవడం అయినది.

నేరానికి గల కారణం:
నేరస్థుడు అయిన వడ్డే రమేష్ 2018 నుండి హాంగ్ హొంగ్, హాలీడే కొరియన్ హొటల్ నందు డ్రైవరుగా పనిచేస్తు వుండినాడని, సదరు హొటల్ కర్నాటక రాష్ట్రం దేవనహల్లిలో కూడా ఒక బ్రాంచ్ వున్నదని, ఇప్పటికీ సుమారు 4 నెలల క్రితం హొటల్ నందు కొరియన్ కొన్ని వస్తువులు దొంగలించి 4 రోజుల పాటు పనికి రాకుండా వుండినాడని తరువాత వడ్డే రమేష్ ని డ్రైవరుగా తీసివేసినారు.వడ్డే రమేశ్ హొటల్ గురించి పూర్తి అవగాహన వుంది.తరువాత మే నెల 13 వతేదీన కియా సెల్టోస్ కారు అద్దాలు పగలకొట్టినాడని, తరువాత గత నెల జూన్ 20 వతేదీన రాత్రి హొటల్ లోకి చొరబడి సుమారు 80,000 వేల విలువ గల 2 ఎల్ . ఈ.డి టివిలు , 2 ఇన్వర్టర్ యు. పీ. ఎస్, 3 బాటరీస్ దొంగలించినాడని, తరువాత ఆగస్టు నెల 8 వతేదీ రాత్రి అదే హొటల్ లోకి చొరబడి సుమారు 14, 70, 000/- విలువ చేయు ఒక కీయ కారుని దొంగలించినాడని సదారు నేరము జరుగు సమయములో తన బందువు అయిన వినోద్ తో కలిసి నేరములు చేసినాడు. ఈ కేసును చేదింపులో క్రియాశీలకంగా వ్యవహరించిన పెనుగొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సీఐ యుగంధర్, ఎస్సైలు రాజేష్, రంగడు యాదవ్, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించారు.

## కడుపు నొప్పి తాళలేక వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య

సిద్దవటం సూర్యవాస్తవం
మండలంలోని పాలకొండ్రాయునిపల్లె గ్రామానికి చెందిన ఎందులకొండు వెంకటసుబ్బమ్మ (42) అనే వివాహిత ఆదివారం కడుపు నొప్పి తాళలేక ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల కొండు వెంకటసుబ్బమ్మకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. భార్య భర్తలు ఇద్దరు వ్యవసాయ పనులు చేసుకొంటు జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. చాలాకాలంగా వెంకటసుబ్బమ్మకు కడపు నొప్పి వస్తుండేదన్నారు. ఎక్కడ చూపించినా బాగ కాక పోవడంతో కడుపు నొప్పి వచ్చినపుడు మాత్ర వేసుకుంటే ఉండేదన్నారు. ఆదివారం భర్త వ్యవసాయ పనులకు వెళ్లారు. వెంకటసుబ్బమ్మకు ఆదివారం కూడా కడుపునొప్పి రావడంతో మాత్రవేసుకున్నా కూడా నొప్పి కొద్దిగన్న తగ్గక పోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని స్లాబ్ కొక్కీకి చీరతో, ఉరేరసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈ మేరకు మృత దేహాన్ని పోస్టు మార్జరం కొరకు కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.



## ఎస్ఐ గా ఎస్. వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

దువ్వూరు,సూర్య వాస్తవం : దువ్వూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్. వినోద్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని చక్రయపేటపోలీసు స్టేషన్లలో పని చేశారు. చక్రయపేటపోలీస్ స్టేషన్ నుంచి దువ్వూరు స్టేషన్ కు బదిలీపై వచ్చారు. దువ్వూరు పోలీస్ స్టేషన్ లోఇది వరకు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు ప్రొద్దుటూరు1వ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.ఆదివారం దువ్వూరు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించినవినోద్ కుమార్ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు, అందరి సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలియజేశారు.



మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా చర్యలు తీసుకుంటానన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం, మట్కా, ఎర్రచందనం, అక్రమ మద్యం రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు,టీడీపీ నాయకులు అందే శ్రీనివాసులు, తహెర్ హుస్సేన్,గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, మారుగాని సురేష్ యాదవ్,శెట్టి నాగరాజు యాదవ్, తదితరులు కలసి అభినందించారు.

## మన జిల్లాకు అఖండమైన కీర్తి తెచ్చిన కుల శేఖర్

### ఇంటి నిండా నందులే కానీ అన్నీ ఇబ్బందులే ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం

తెలుగు నాటక రంగ చరిత్రలో మన జిల్లాకు అఖండమైన కీర్తినార్జించి పెట్టిన వారిలో పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మొట్టమొదటివాడని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం కడప రాజీవ్ కల్చర్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పల్లేటి లక్ష్మీ కులశేఖర్ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. మొదట కుల శేఖర్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ నాటక కర్తగా, నటునిగా, దర్శకునిగా. ప్రయోక్తగా పల్లేటి సాధించిన విజయాలకు ఆయనకు వందలాది సన్మానాలు జరిగాయని, అయన ఎప్పుడు ఇంటి నిండా నందులేం కానీ అన్నీ ఇబ్బందులే అంటూ ఉండేవారని అన్నారు. రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా గురువు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పర్యవేక్షణలో యోగివేమన విశ్వవిద్యాలయంలో పల్లేటి రచనలు- ఒక పరిశీలన అనే అంశముపై నేను పరిశోధన చేసి డాక్టరేట్ తీసుకోవడం నిజంగానే నా అదృష్టమని,పరిశోధనా సమయంలో కులశేఖర్ నాకు ఎన్నో అమూల్యమైన విషయాలు చెప్పేవారని,ఆయనకు ఎన్ని ఇబ్బందులు ఎదురైన తెలుగు నాటక రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత నిలుపుకున్నారని అన్నారు.కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ కడపలో చిన్న నాటక రచయితగా ప్రారంభమైన ఆయన జీవితం సినిమాల వరకు వెళ్లిందని, ఆయన రాసిన మొదటి సాంఘిక నాటకం తపస్సు సినిమాగా వచ్చిందని అన్నారు. విశ్రాంత హిందీ అధ్యాపకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, జి సత్యరాజు, పి నారాయణ రెడ్డి,తపలిస్ట్ గంగయ్య, పీవీ కృష్ణయ్య పాల్గొన్నారు.

## నీ పరిపాలనలో ఏ రాజ్యాంగం నడిచింది జగన్ ?

### కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం

నీ పరిపాలనలో ఏ రాజ్యాంగం నడిచింది జగన్ కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా పూర్తి ఆత్మరక్షణలో పడిపోయి రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యం ఏలుతుందని మీడియా సమావేశంలో మాట్లాడుతుంటే నీ పరిపాలనలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఎట్లా ఇబ్బందులు గురి చేసినావో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. రాష్ట్రంలో హింస పెరిగిపోయిందని కూటమి అధికారంలోకి వచ్చినాక 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ ఢిల్లీ దాకా వెళ్లి ధర్నా చేసినావు కదా. అప్పుడు కొన్ని జాతీయ మీడియా సంస్థలు ఈ 36 హత్యల పేర్లు చెప్పమంటే మీడియా సమావేశం నుండి వెళ్లిపోయావు కదా జగన్మోహన్ రెడ్డి. పదేపదే రాష్ట్రంలో శాంతిభద్రతలు చినించినాయని నీవు మాట్లాడడం చూస్తుంటే శాంతిభద్రతలు రాష్ట్రంలో ఎక్కడ అదుపు తప్పలేదు జగన్మోహన్ రెడ్డిముందు నీ పార్టీ మనుగడ ఉంటుందో లేదో అని నీవు ఆందోళన చెందుతున్నావే తప్ప, రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయి. ఇకనైనా ఈ విష ప్రచారం మానుకోవలసినదిగా కోరుతున్నాము అని తెలపడం జరిగింది.



## ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కరీం

రాజంపేట సూర్య వాస్తవం :

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాజంపేట అధ్యక్షులుగా ఎస్ ఎం డి కరీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాజంపేటలో అసోసియేషన్ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్.జి ఈనాయ తుల్లా, ఉపాధ్యక్షులుగా ఆర్.కే.ఎస్ ఆదిల్, పి.ఆరిఫ్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సైజాన్, సహాయ కార్యదర్శుగా సయ్యద్ మసూద్, షేక్ మతిన్, కోశాధికారిగా షేక్ నిసర్, కార్యవర్గ సభ్యులుగా షేక్ షాహిద్, సయ్యద్ సలీం తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికైనవారిని ముస్లిం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరీం మాట్లాడుతూ ముస్లిం సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.



# తమలపాకుతో ఆరోగ్యానికి అద్భుతాలు

### -మండలంలో 50 ఎకరాలు తమలపాకు పంట సాగు
### - ఈ సంవత్సరం నష్టాలు అంటున్న రైతన్నలు

దువ్వూరు, సూర్య వాస్తవం: ఒక తమలపాకులో ఉండే ఔషధ గుణాలను అలాగే దీని వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు



మనం తెలుసుకుందాం. ఈ తమలపాకులో నొప్పిని నివారించే మంచి గుణం ఉంది. తలనొప్పిని తగ్గించడంలో తమలపాకు చాలా అద్భుతంగా పని చేస్తుంది. తమలపాకును తీసుకొని దానిని కచ్చా పచ్చాగా దంచి ముదుటి మీద ఉంచాలి. ఇలా చేయడం వల్ల తలనొప్పి ఈజీగా తగ్గుతుంది. అలాగే జీర్ణశక్తిని పెంచడంలో కూడా తమలపాకు మనకు చాలా బాగా సహాయపడుతుంది. ఈ తమలపాకును నమలడం వల్ల

> తమలపాకు గురించి మనందరికీ తెలిసిందే. ఇవి చక్కటి వాసనను ఇంకా అలాగే ఘాటైన రుచిని కలిగి ఉంటాయి. తమలపాకు మన ఆరోగ్యానికి చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఎందుకంటే ఇందులో చాలా ఔషధ గుణాలు దాగిఉన్నాయని తమలపాకులను రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే వాత ఇంకా కఫ దోషాలు చాలా ఈజీగా తొలగిపోతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

నోట్లో లాలాజలం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఈ లాలాజలం మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడంలో చాలా బాగా సహాయపడుతుంది. ఇంకా అలాగే మలబద్ధకాన్ని తగ్గించడంలో కూడా తమలపాకు మనకు



బాగా సహాయపడుతుంది. పొద్దున్నే పరగడుపున తమలపాకును నమిలి తినడం పల్ల మలబద్ధకం సమస్య ఈజీగా తగ్గుతుంది. అలాగే మన పొట్టలో పేరుకుపోయిన మలినాలను, విష పదార్థాలను ఈజీగా తొలగించి ఆకలి పెరిగేలా చేయడంలో కూడా తమలపాకు మనకు సహాయపడుతుంది. అలాగే తమలపాకును నమిలి తినడం వల్ల నోటి ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది ఇంకా నోటి దుర్వాసన సమస్య తగ్గుతుంది.

అలాగే నోట్లో ఉండే క్రిములు, బ్యాక్టీరియా ఈజీగా నశిస్తుంది. ఇంకా దంతాలు పుచ్చిపోకుండా ఉంటాయి. చిగుళ్లు,దంతాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే తమలపాకు అవాల నూనె రాసి ఆకును వేడి చేయాలి. ఆ తరువాత ఈ ఆకును ఛాతి మీద వేసుకోవాలి. ఇలా చేయడం వలన శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఈజీగా తగ్గుతాయి. ఇంకా అలాగే దగ్గు సమస్యతో బాధపడుతున్నప్పు తమలపాకును నమిలి తినడం పల్ల దగ్గు నుండి ఈజీగా ఉపశమనం కలుగుతుంది. దువ్వూరు మండలంలో రైతులు 50 ఎకరాలలో తమలపాకు పంటలు సాగు చేసినట్లు రైతుయన్. వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు కృష్ణంపల్లె రామ్ సాయినగర్, మూడిండ్లపల్లె గ్రామాలలో తమలపాకు పంటను సాగు చేశారు. అయితే గత2 సంవత్సరము పెట్టుబడులు కూడా రాలేదని రైతు వెంకటేశ్వర్ రెడ్డి తెలుపుతున్నారు. మార్కెట్లో గిట్టుబాటు ధర లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే ఈ సంవత్సరం అయినా మంచి రేట్లు వస్తాయని రైతులు ఆశిస్తున్నారు.

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో, రాయలసీమ ప్రాంతం లో వెంటనే ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి.

వేంపల్లి.సూర్య వాస్తవం. విభజన చట్టం సెక్షన్ 85 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల్లోపల పై కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని. విభజన జరిగి 10 సంవత్సరాలు అయినా. ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ కు రాలేదని.తెలంగాణా రాష్ట్రం లోని హైదరాబాద్ లోనే ఉందని ఇది ముమ్మాటికీ మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం,టిడిపి,వైకాపా ప్రభుత్వాల చేతగాని తనమే నని తులసి రెడ్డి విమర్శించారు. వేంపల్లి లోని పార్టీ స్థానిక కార్యాలయం లో విలేఖరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నదిమీద అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణా రాష్ట్రాలలో నిర్మించిన, నిర్మాణం లో వున్న, నిర్మించబోయే ప్రాజెక్టుల అడ్మినిస్ట్రేషన్,రేగులేషన్,మైంటైనెన్స్,ఆపరేషన్ కృష్ణా నది బోర్డు పరిధిలోకి వస్తాయి.ఈ కార్యాలయాన్ని విజయవాడ లో పెట్టమని చంద్ర బాబు,విశాఖలో పెట్టమని జగన్ బోర్డుకు లేఖలు వ్రాయడం శోచనీయం. రాయలసీమకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు కృష్ణా నది మీద రాయలసీమలోని శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా తెలుగు గంగ, గాలేరు



నగరి,హంద్రీనీవా,వెలుగొండ,కల్వకుర్తి, ఎస్. ఆర్. బీ. సీ.,కుడి,యెడమ జల విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. కాబట్టి బోర్డు కార్యాలయాన్ని శ్రీశైలం రిజర్వాయర్ కు సమీపాన రాయలసీమలో ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. కాబట్టి బోర్డు కార్యాలయాన్ని వెంటనే ఆంధ్రప్రదేశ్ కు తరలించాలి.శ్రీశైలం రిజర్వాయర్ కు సమీపాన రాయలసీమలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గోదావరి నది మీద ఆంధ్రప్రదేశ్ లో రాజమండ్రికి సమీపాన జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆధ్వర్యంలో జరుగుతోంది. కాబట్టి పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని ప్రాజెక్టుకు సమీపంలో వుండే రాజమండ్రిలో ఏర్పాటు చేయడం సమంజసమన్నారు. అలా కాకుండా తెలంగాణా రాష్ట్రం లోని హైదరాబాద్ లో వుండడం సమంజసం కాదన్నారు ఇది ముమ్మాటికీ మోడీ నిర్లక్షం,బాబు,జగన్ అసమర్థత రాయలసీమ పట్ల నిర్లక్షమన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని వెంటనే హైదరాబాద్ నుండి రాజమండ్రికి తరలించుటకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు.



ఆదివారం ఆయన ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించారు. కడప చిన్న చౌక్ నుంచి ఆయన సాధారణ బదిలీలలో భాగంగా ప్రొద్దుటూరు రూరల్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పోలీసు స్టేషను పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు కూడా అసాంఘిక కార్యక్రమాల నిర్వహణలో సహకరించాలని, వారి వద్ద అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై సమాచారం వుంటే తెలిపి ఆ కార్యక్రమాల నివారణలో తమకు సహకరించాలని కోరారు.

## సర్దుబాటుకు ముందే ఉపాధ్యాయుల పదోన్నతులను చేపట్టాలి

### ఎన్.టి.ఏ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం

ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు ముందే పదోన్నతులు చేపట్టాలని నోబెల్



టీచర్స్ అసోసియేషన్ (ఎన్.టి.ఏ) రాష్ట్ర బాధ్యులు రెండో రోజు శ్రీనివాసరాజు డిమాండ్ చేశారు.ఆదివారం రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో జరిగిన ఎన్.టి.ఏ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్లుగానూ,స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులు గానూ పదోన్నతులు కల్పించిన తర్వాతనే పని సర్దుబాటు చేయడం మంచిదని ఆయన అన్నారు.ప్లస్ టు పాఠశాలల్లో తాత్కాలిక నియామకాల ద్వారా కాకుండా శాశ్వత ప్రాతి పదికన జూనియర్ లెక్చరర్ పదోన్నతులు చేపట్టాలన్నారు.జీవో నెంబర్ 117 ప్రకారం పని సర్దుబాటు చేయడంలో చాలా లోపాలు ఉన్నాయని,దానిని సవరించిన తర్వాతనే చర్యలు చేపట్టాలన్నారు.గత పాలకులు చేసిన తప్పిదాలను తిరిగి పునరావృతం కాకుండా ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులు మనోవేదనకు గురికాకుండా ఉపాధ్యాయ సంఘం నాయకులతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలన్నారు.అంతేగాక మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ తమ సర్వీస్ ను 62 సంవత్సరాలకు పెంచాలన్నారు.అలాగే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని లకు నైట్ డ్యూటీలు తీసివేసి వారి స్థానంలో మహిళా వార్డెన్ లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఏ నేతలు రామాంజలు,శ్రీనివాసులు,మురళీమోహన్ రాజు,కులశేఖర్ రెడ్డి,నరేంద్ర కుమార్ రెడ్డి,ఆసిఫ్,నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తా

### -యల్లటూరు శ్రీనివాస రాజు

రాజంపేట సూర్య వాస్తవం : ఆర్టీసీ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త యల్లటూరు శ్రీనివాసరాజు ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ కార్మికులకు భరోసా ఇచ్చారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజును ఆదివారం యల్లటూరు భవన్ లో కలిసి ఆర్టీసీ అవుట్ సోర్సింగ్, ఎంప్లాయిస్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు మరియు జిల్లా కమిటీ సభ్యులు తమ సమస్యల మీద వినతిపత్రం అందజేశారు. ముందుగా యల్లటూరు ను శాలువాతో ఘనంగా సన్మానించి తమ సమస్యలు తెలియజేశారు. ఈసందర్భంగా గంగాంజనేయులు యల్లటూరు శ్రీనివాస రాజు తో మాట్లాడుతూ ఆర్టీసీ కాంట్రాక్టు విధానంలో సుమారుగా 7,300 మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పనిచేస్తున్నారని, థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నామని తెలిపారు. ఆర్టీసీలో థర్డ్‌పార్టీ విధానాన్ని రద్దు చేసి నేరుగా సంస్థ నుంచి వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



ప్రభుత్వం ఏర్పాటుచేసిన అప్కాస్‌లో ఆర్టీసీని కలపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. భీమా ఆర్టీసీ ద్వారా చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన యల్లటూరు శ్రీనివాస రాజు సమస్యలను ప్రభుత్వ అధికారులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలియజేసి తప్పకుండా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎస్ ఆర్ టీ సి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, జోనల్ వర్క్ షాప్ అధ్యక్షులు సురేష్, రాజంపేట డిపో అధ్యక్షులు కుమార్, డిపో కమిటీ సభ్యులు గోపి, ప్రసాద్, పెంచలయ్య, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# రమణరాజు నిత్య సాహిత్య కృషీవలుడు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రమణరాజు నిత్య సాహిత్య కృషీవలుడని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు కొనియాడారు. చిత్ర సాహితీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అలంకారం వేంకటరమణరాజు రచించిన చిత్ర కవితా సౌరభం- అలంకార చిత్రం గ్రంథావిష్కరణ ఆదివారం స్థానిక జార్జి కారనేషన్ క్లబ్ లో జరిగింది. అవధానకవి డాక్టర్ నరాల రామారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు విద్వాన్ బురుజు ముని స్వామి, పుల్లూరు మాతయ్య పుస్తకాన్ని ఆవిష్కరించి అలంకారం వేంకటరమణరాజు కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథులుగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు మాట్లాడుతూ రమణరాజు నిత్య సాహిత్య కృషీవలుడని, ఆయన పరిశోధన అమూల్యమైనదని అభిప్రాయపడ్డారు. ప్రముఖ హిందీ అనువాదకులు కొమ్మి శెట్టి మోహన్ మాట్లాడుతూ వివిధ భాషల్లోని ప్రాచీన సాహిత్యం లో ఉన్న అలంకారాలను అన్వేషించి ప్రచురించి భావితరాలకు అమూల్యమైన కానుకను అందించిన గొప్ప పరిశోధకుడు రమణరాజు అని అభిప్రాయపడ్డారు. ప్రముఖ కథా రచయిత దాదా హయాత్ మాట్లాడుతూ వందల పుస్తకాలను సేకరించి, చదివి అందులోని చిత్రవిచిత్రమైన అలంకారాల ప్రయోగాలను తెలుగు సాహితీలోకానికి అందించిన సాయితీవేత్త రమణరాజు అని వివరించారు. సభాధ్యక్షుడు నరాల రామారెడ్డి మాట్లాడుతూ అలంకారాలు శబ్దాలంకారాలు, అర్థాలంకారాలని రెండు రకాలుగా ఉన్నాయని, ఆ అలంకారాలను ప్రయోగించడంలో మన ప్రాచీన కవులు అనేక చిత్రవిచిత్రమైన విన్యాసాలు చేశారని, అటువంటి చమత్కార విన్యాసాలతో కూడిన పద్యాలను గ్రంథాలను పరిశోధించి, వివిధ భాషల్లోని అలంకారం చిత్రాలను ఒకచోటకు చేర్చి అలంకారచిత్రం పేరుతో అలంకారం వేంకటరమణరాజు భావితరాలకు అందించారని, ఆయన కృషి వెలకట్టలేనిదని అభిప్రాయపడ్డారు. పుస్తక సమీక్షకులు భూతపురి గోపాల కృష్ణ శాస్త్రి మాట్లాడుతూ అలంకారాలను ప్రయోగించడంలో మన ప్రాచీన కవులు అత్యద్భుతమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించారని, వేలసంఖ్యలో పద్యాలను పరిశోధించి అలాంటి చిత్రవిచిత్రమైన పద్యాలను సేకరించి ఈ పుస్తకాన్ని అలంకారం వేంకటరమణరాజు రూపొందించారని అభినందనలు తెలియజేస్తూ పుస్తకాన్ని సమీక్షించారు. తెలుగు భాషోపాధ్యాయుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలలోని క్లిష్టమైన అలంకార విషయాలను సరళంగా మార్చి పండ్లరసంలా తయారుచేసి సాహిత్యాభిమానులకు అందించిన ఘనత వేంకట రమణరాజు పుస్తకం లో కనిపిస్తుందని పేర్కొన్నారు. గ్రంథ రచయిత వేంకట రమణ రాజు, ఇందిర దంపతులను సంస్థ నిర్వాహకులు విజయకుమార్ , ఆదిత్య కుమార్, వసంతకుమార్, వారి కుటుంబ సభ్యులు, సాహితీవేత్తలు ఘనంగా సత్కరించారు. చిత్ర సాహితీ పురస్కారం - 2024 చలంకోట బురుజు మునస్వామి ఛందశ్చక్రవర్తి గారికి, పుల్లూరు మాతయ్య



చిత్రకవిచిత్తూరు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కొత్తపల్లి శ్రీను, జింకా సుబ్రహ్మణ్యం, సాధు గోపాల కృష్ణ, కాశీవరపు వెంకటసుబ్బయ్య,పల్లా కృష్ణ, పల్లా రామారావు,మామిళ్ళ లోకనాథం, మోహన్ రెడ్డి,గుండా వేంకట సహదేవుడు, చంద్రశేఖర రెడ్డి , సాహిత్యాభిమానులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:
ప్రజా సమస్యల పరిష్కారానికి మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నారపరెడ్డి మౌర్య ఆదివారం



ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 10 నుంచి 1 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## అమ్మవారి సేవలో మేయర్ దంపతులు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :
నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, మునిశేఖర్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని మేయర్ డాక్టర్ శిరీష దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.




## సంస్కృత వర్సిటీలో పరామర్శ కేంద్రాలు ప్రారంభం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యోగ-జ్యోతిష-ఆగమ-కర్మకాండ-వాస్తు వాస్తు తదితర విషయాలలో సామాన్య ప్రజానీకానికి వారి ధైర్యం లేని జీవితం శాస్త్రాల్లో ఉన్న సమస్యలను నివృత్తి చేసుకునేందుకు ఐదు పరామర్శ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్



ప్రొ.ఎస్.అహల్యా విచ్చేయగా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె రమాశ్రీ తో కలిసి పరామర్శ కేంద్రాలను ఘనంగా ఆరంభించారు. వి.సి కృష్ణమూర్తి మాట్లాడుతూ తిరుపతిలో ఉన్న ప్రజలు ఈ పరామర్శ కేంద్రాల ద్వారా వారికి సంబంధించిన వివిధ రకాల సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. ప్రతిరోజు సాయంకాలం ఐదు గంటల నుంచి ఆరున్నర గంటల వరకు ఈ పరామర్శ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శన డీన్ ప్రొ.వి.విష్ణుభట్టాచార్యులు, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, ఇతర విభాగాల అధ్యక్షులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రబాబు



లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా జి.రవీంద్రబాబు ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విష్ణువర్ధన్ విఆర్ గా అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంకు వెళ్ళగా పెద్ద తిమ్మసముద్రం నుండి బదిలీపై లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా రవీంద్రబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్రబాబు మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రాముఖ్యతను ఇస్తానని అన్నారు. పేకాట,జూదం, కోడిపందాలు, మాదకద్రవ్యాలు, అక్రమఇసుక రవాణా,అక్రమ మద్యం లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వన్ టౌన్ ఎస్సైగా ఎస్. శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్సైగా ఎస్. శ్రీనివాసులు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దువ్వూరు నుండి ఆయన సాధారణ బదిలీపై ప్రొద్దుటూరు కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు కూడా అసాంఘిక కార్యక్రమాల నిర్వహణలో సహకరించాలని, వారి వద్ద అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై సమాచారం వుంటే తెలిపి ఆ కార్యక్రమాల నివారణలో తమకు సహకరించాలని కోరారు.



# రచ్చ రచ్చగా మారిన కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఉభయ దారుల సమావేశం

ఐరాల సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 11.
చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజవర్గం, ఐరాల మండలం, కాణిపాకం వినాయక స్వామి దేవస్థానంలో ఆదివారం ఉభయదారుల సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెల 7వ తేదీ నుంచి 27 వరకు 21 రోజుల పాటు జరగనున్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై ఆలయ ఉభయదారులతో ఆలయ ఈవో వెంకటేష్ , అధికారులు సమావేశమయ్యారు. ఆలయ ప్రతిష్టను పెంపొందించే విధంగా ఆహ్వాన పత్రికలు ఉండాలని అయితే ఇందుకు వ్యతిరేకంగా చిత్తు పేపర్లో ఆహ్వాన పత్రికలు ముద్రించడం ఏమిటని ఉభయదారులు ప్రశ్నించారు. వాహన సేవ నిర్వహించే వారి పేర్లు, తదితర విషయాలు ముద్రించకపోవడం బాధాకరం అని తెలిపారు. ఆహ్వాన పత్రికలను ముద్రించడానికి మీ దగ్గర డబ్బులు లేకపోతే ఉభయదారులు కలిసి ముద్రించడానికి అవసరమైన నగదు తాము ఇస్తామంటూ అధికారులను ఉభయ దారులు నిలదీశారు. కాణిపాకం మా ఆలయం అధికారుల పెత్తనం చేస్తున్నారని ఇకపై సహించేది లేదని



ఉభయ దారులు ఆవేశంతో, ఆవేదనతో మాట్లాడారు. బ్రహ్మోత్సవం లో వాహన సేవ నిర్వహణపై ఉభయదారుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.



తోపులాటలు జరగడంతో దాడి చేసుకునే పరిస్థితి రావడంతో, పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఇరువర్గాలను సర్దుబాటు చేశారు.

# సంస్కృత వర్సిటీలో జాతీయ సదస్సు ప్రారంభం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, సిడాక్ బెంగళూరు నేషనల్ సాన్స్క్రిట్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో సిమ్బియాసిస్ బిట్వీన్




సాంస్క్రిట్ అండ్ కంప్యూటర్స్ న్యూ పర్స్పెక్టివ్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించే జాతీయ సదస్సు అన్నారవు సభాభవనంలో ఆదివారం ప్రారంభమైంది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎస్.డి సుదర్శన్ హాజరు కాగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి సదస్సును ఆరంభించారు. డా.ఎస్.డి సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కంప్యూటర్స్ అత్యంత ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. సంస్కృత భాషలో ఉన్న జ్ఞానాన్ని సీడాక్ సంస్థతో కలిసి నేటి ఆధునిక తరానికి అందించాలనే సత్సంకల్పంతో సదస్సు నిర్వహించామన్నారు. ప్రాచీన సంస్కృత వాఙ్మయంలో ఉన్న గ్రంథాలను, వాటిలోని జ్ఞానాన్ని సంగ్రహించి వాటిని కంప్యుటేషనల్ టూల్స్ ద్వారా పబ్లిక్ డొమైన్ లోకి తీసుకురావడమే ముఖ్య లక్ష్యమని వర్ణించారు. వైస్ చాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సీడాక్ సంస్థతో పరస్పర అవగాహన ఒప్పంద కార్యక్రమం చేసుకొని, తద్వారా సంస్కృత జ్ఞానాన్ని ఆధునిక తరానికి కంప్యుటేషనల్ టెక్నాలజీని వినియోగించి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్జే రమాశ్రీ మాట్లాడుతూ ఈ సీడ్యాక్ వారితో విశ్వవిద్యాలయం పరస్పర అవగాహన ఒప్పందం చేసుకుని ప్రత్యేకించి సంస్కృత భాషలో ఉన్న ప్రాచీన గ్రంథాలు, వాటిలో ఉన్న జ్ఞానాన్ని డెవలప్ చేసి భావిభారత సమాజానికి అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అద్వైత వేదాంత విభాగం వరిష్ట ఆచార్యులు ప్రొ.కె.గణపతి భట్, పిఆర్ఓ ప్రొ.వి. రమేష్ బాబు, విభిన్న విభాగాల అధ్యాపకులు, సిడాక్ బృందం, ఇతర విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## మరింత సుందరంగా సాగర్ అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :
కరకంబాడి రోడ్డులోని వినాయక సాగర్ ను అన్ని వసతులతో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు.



ఆదివారం వినాయకసాగర్ లో వాకర్స్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి వాక్ చేశారు. ఈ సందర్భంగా వినాయకసాగర్ వాకర్స్ అసోషియేషన్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం వాకింగ్ ట్రాక్ టైల్స్ కొన్ని చోట్ల కుంగిపోవడాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే డ్రైనేజీ నీళ్ళు వినాయక సాగర్ లో కలుస్తుండటాన్ని పరిశీలించారు. గత ఏడాది వినాయక నిమజ్జనం తరువాత విగ్రహాలను తీసివేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్స్ లేక తాము ఇబ్బంది పడుతున్నట్లు వాకర్స్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్వాతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని వాకర్స్ అసోషియేషన్ నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడల, ఆటల పోటీలు పురుషులకు, స్త్రీ లకు విడివిడిగా నిర్వహించారు. వినాయక నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సాగర్ లో అన్ని మౌలికవసతులను వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు బాలాజీ నాయుడు, శివారెడ్డి, కృష్ణంరాజు, టిడిపి నాయకులు కాయం వెంకటరత్నం, వెంకట్ రాయల్, యోగా మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల రక్షణగా కార్డెన్ అండ్ చర్చ్

### రైల్వే కాలనీ, నగర శివారు పోలీసులు ఆకస్మిక తనిఖీలు

### ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు సీజ్.. పోలీస్ స్టేషన్ లకు తరలింపు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
శాంతి భద్రతలే లక్ష్యంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు కట్టే వేస్తూ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు తిరుపతి, చంద్రగిరి డిఎస్పి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లంగుంట పంచాయతీ గరుడాద్రి, వెంకటాద్రి అపార్ట్మెంట్ల ప్రాంతాలలో, అలాగే తిరుపతి డిఎస్పి ఆధ్వర్యంలో ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే కాలనీ, సుందరయ్య నగర్ ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించి, ఆయా ప్రాంతాలలో అకస్మిక తనిఖీలు నిర్వ్వహించి పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, సత్రప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ చేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సమాజంలో జరిగే నేరాలపై, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో ఎలాంటి రికార్డులు లేని ఒక జీపు, 3 కార్లు, 4 ఆటోలు, 40 ద్విచక్ర వాహనాలను, అలాగే ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధి తనిఖీలలో ఎలాంటి రికార్డులు లేని 55 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి తిరుపతి రూరల్, ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అసాంఘిక కార్యకలాపాలు తావులేదని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేచించేది లేదని, రౌడీ షీట్లు, చెడు ప్రవర్తన కల్గిన వ్యక్తులు మారి జనజీవనంలోకి రావాలని విజ్ఞప్తి చేశారు..



ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సిఐలు తమీమ్ అహ్మద్ తిరుపతి రూరల్, తిరుచానూరు, మహేశ్వర్ రెడ్డి ఈస్ట్, మురళీమోహన్రావు ఎస్వీ యూనివర్సిటీ, చంద్రగిరి తిరుపతి సబ్ డివిజన్ల ఎస్సైలు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవలు ప్రజలకు అందించడం అభినందనీయం

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
మానవతా స్వచ్ఛంద సేవలు ప్రజలకు అందించడం ఎంతో అభినందనీయమని మండిపల్లి ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర రవాణా యువజన



క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లి నలంద హై స్కూల్ నందు మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండిపల్లి ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన సేవలు అందించామని అలాగే మానవతా సంస్థ కూడా నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని బాడీ ఫ్రీజర్,శాంతి రథాలు,నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం, అనారోగ్యంతో బాధపడే వారిని ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో 115 మండలాల్లో మానవతా సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. మానవతా సంస్థకు 10 సెంట్లు స్థలం కేటాయించాలని సభ్యులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని కోరగా ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి ఎన్నో సేవలు అందించారని ఆయన కొనియాడారు. అనంతరం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా డాక్టర్ షఫినాయక్,కార్యదర్శిగా రామచంద్ర,మల్ రెడ్డి, రవిశంకర్,గోవింద నాగరాజు, రమణ,గంగిరెడ్డి,రవి,బండపల్లి శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు సెంట్రల్ కమిటీ డైరెక్టర్లు గోపి, సహదేవరెడ్డి, వై. ప్రసాద్ యాదవ్,చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం,శివగంగ రెడ్డి చెన్నకృష్ణ,మాజీ ఎంపీటీసీ యనమల మదన్మోహన్, ఆరిపుల్ల, వెంకటరామరాజు, ఫకీరయ్య, జయరాం, శివయ్య, సుబ్బారెడ్డి, చైతన్య రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, విశ్వనాథ, జయ చంద్ర నాయుడు, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత ప్రతిష్ఠా మహోత్సవం

### దర్శించుకున్న ఆర్యవైశ్య సభ సభ్యులు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి (అమ్మవారిశాల) లో వాసవీ మాత ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5.30 గంటలకు సుప్రభాతసేవ, మంగళహారతి, 7గంటలకు శ్రీగణపతి, రుద్ర, నవగ్రహ, చండీహెూమము పూర్ణాహుతి, 12 గంటలకు అవభృదస్నానము, మరియు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి వజ్ర కిరీటము మరియు డైమండ్ శారీతో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మహా మంగళహారతి, తదుపరి ప్రసాదవినియోగం నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సభ్యులు మేడా వెంకటేశ్వర్లు, చలపతి, జాలాది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ హక్కులను హరించడానికి ఈ చట్టం

### జిల్లా ముస్లిం మైనార్టీ నేత ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం
వక్ఫ్ బోర్డు2024 చట్టం వివాదంభారత రాజ్యాంగం లోని, 26వ ఆర్టికల్ ప్రకారం, మైనారిటీ వర్గాలైన, ముస్లింలు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, పార్శీలకు, వారి మతపరమైన, ఆధ్యాత్మికపరమైన,మసీదులు, దర్గాలు,చావిడీలు,గురుద్వార్లు, బౌద్ధ, జైన, ఆలయాలు నిర్వహించుకునేందుకు, వారి సాంప్రదాయాలను, పాటించుకునేం దుకుమతపరమైన ,కార్యక్రమాలనునిర్వహించు కునేందుకు ,పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడి ఉందని అన్నమయ్య జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. ఆదివారం తమకార్యాల యంలో మీడియాతో ఆయన మాట్లాడు తూముస్లిం మైనారి టీలు వక్ఫ్ బోర్డు, ఆస్తుల ద్వారా తమ మతపరమైన కార్యక్రమాలను నిర్వహించు కునేందుకు కేంద్ర ప్రభుత్వం 1964,లో సెంట్రల్ వర్క్ బోర్డు కౌన్సిల్ ను (సిడబ్ల్యూసి), ఏర్పాటు చేసింది. అంతకు ముందే 1954, చట్టంలోని 9, (4) ప్రకారం వక్ఫ్ బోర్డు ఆస్తుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని చట్టం తెలియజేసిందని ఆయన తెలిపారు .అప్పటినుండి భారతదేశంలోని వక్ఫ్ ఆస్తుల వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద నిక్షిప్తమై ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం ఇప్పటివరకు రిజిస్టర్ అయివు న్నవక్ఫ్ బోర్డు ఆస్తులు 7,85,934 ఎకరాల భూమి ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే అని చెప్పారు.



2013 చట్టం ప్రకారం, 1995 చట్టాన్ని సవరించి, వక్ఫ్ బోర్డుకు కొన్ని హక్కులను కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని చేసింది. మైనార్టీల ధార్మిక, ప్రయోజనాలను అమలు పరచడం కోసం వక్ఫ్ బోర్డుఆస్తులువినియోగించబడతాయి అంతే తప్ప వక్ఫ్ బోర్డు ఆస్తులను వేరే వారికి బదలాయించటం అమ్మటం కుదరదు వక్ఫ్ బోర్డు ఆస్తులకు ఒక గార్డియన్ గా మాత్రమే ఆ కమిటీ నిర్వహించవలసి ఉంటుందని చెప్పారు. 2024 వక్ఫ్ బోర్డు చట్టాన్ని, భారత దేశంలోనిఅన్ని ,రాజకీయ,పార్టీలువ్యతిరేకించడానికి ,కారణాలు ఇవి కేవలం మైనారిటీ హక్కులను హరించడానికి ఉద్దేశించబడిన చట్టంగా ఉందని ముస్లింల హక్కులను హరించటానికి కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులపై ఆధిప త్యం చలాయించడానికి ఏర్పాటు చేయబడిందని ప్రతిపక్షాలే కాదు అందరూ అభ్యంతరంతెలియజేస్తున్నాయనిఅన్నారు. ఈ చట్టాన్ని తెరపైకి తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదన్నారు.

## కాలువపై అక్రమ నిర్మాణాలకు కూల్చివేత

### కేబీఆర్ నగర్ ను సందర్శించి అధికారులపై ఎమ్మెల్యే నాని ఆగ్రహం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ కేబీఆర్ నగర్ లో కాలువ స్థలంపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. ఆదివారం కేబీఆర్ నగర్ ను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో కలిసి పరిశీలించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కేబీఆర్ నగర్ లో నీరు చేరి బయటకు పోకుండా నిలిచిపోయాయి. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆ ప్రాంతాన్ని సందర్శించి మాట్లాడారు. కేబీఆర్ నగర్ లో నీరు నిలిచిపోవడానికి సమస్యకు కారణాలను అన్వేషించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కాలువలుపై అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు నిమ్మకుండిపోవడం, అటుగా నిర్మాణమైన వాటికి విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంపై మండిపడ్డారు. స్థానికంగా తాగునీటికి సైతం ఇబ్బంది పడుతున్నామని ప్రజలు చెప్పడంతో, కేబిఆర్ నగర్లో నివసించే ప్రజలకు ఆర్వో ప్లాంట్ మంజూరు చేయిస్తానన్నారు. కేబీఆర్ నగర్ ప్రధాన మార్గం నడవడానికి సైతం వీలు లేకుండా ఉండడాన్ని గమనించిన ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే గ్రావెల్ ను రోడ్డు మార్గంపై వేసి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, అర్బన్ తాహశిల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో రమేష్, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి మురళి, ఎలక్ట్రికల్ ఏఈ హరికృష్ణ, వీఆర్వోలు భూపతి ఆచారి, సుమన్, టిడిపి తిరుమల నగర్ పంచాయతీ అధ్యక్షులు ఎస్ఇ గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, నాయకులు లంకిపల్లి ఢిల్లీబాబు, రమేష్, సుధాకర్, పట్టాభి, కృష్ణయ్య, జనార్ధన్, సురేష్ పాల్గొన్నారు.



సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in





## సోషల్ మీడియాలో కూడా దడలేపుతోంది

ప్రస్తుతం తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్న సినిమా దేవర. ఆచార్య వంటి డిజాస్టర్ సినిమా తర్వాత కొరటాల శివ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాడు. త్రిబుల్ ఆర్ వంటి సూపర్ హిట్ సినిమా తర్వాత ఎన్టీఆర్ ఈ సినిమాతో ప్రేక్షకులు ముందుకు రానున్నాడు. ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను సెప్టెంబర్ 27న రిలీజ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తెలుగు స్టేట్స్ లో ఈ సినిమాను నాగ వంశీ డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు. ఇకపోతే ఈ సినిమాకి అనిరుద్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నాడు. అనిరుద్ గురించి అందరికీ తెలిసిందే తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సినిమాను తీసుకెళ్లి ఎక్కడో పెడుతుంటాడు. అయితే ఈ సినిమా ఫస్ట్ సాంగ్ రిలీజ్ అవ్వడానికంటే ముందు నిర్మాత నాగ వంశీ ఈ సినిమా ఫస్ట్ సాంగ్ విన్నాను సాంగ్ కంటే కూడా బాగుంటుంది అంటూ చెప్పుకొచ్చాడు. ఈ మాట చాలామంది ఫ్యాన్స్ కి జోష్ నింపింది. అయితే పాట నచ్చిన వాళ్ళు ఎంజాయ్ చేస్తుంటే నచ్చని వాళ్ళు మాత్రం నాగ వంశీ ను అప్పట్లో ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఇక రీసెంట్ గా ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. అయితే మొదటి ఈ పాటకు విపరీతమైన ట్రోలింగ్ వచ్చింది. ఈ సాంగ్ నుంచి కాపీ చేసాడు అంటూ ఒరిజినల్ సాంగ్స్ ని కూడా సోషల్ మీడియాలో కొంత మంది పోస్ట్ చేశారు. ఏదేమైనా ప్రస్తుతానికి ఈ పాట మాత్రం స్లోగా ఆడియన్స్ ను ఆకట్టుకుంటుంది. ఇప్పటికే ఈ పాటకు దాదాపు 50 మిలియన్ల పైగా వ్యూస్ వచ్చాయి. ఇక ఈ పాటను ఇంస్టాగ్రామ్ లో రియల్ గా చేసి జాహ్నవి కపూర్ పోస్ట్ చేసింది. అంటే ఈ పాట జాన్వికి ఎంతగా కనెక్ట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ఈ పాట విషయానికి వస్తే పాట ఎక్కడి నుంచి ఇన్స్పైర్ అయ్యి చేశారు అనే విషయం పక్కన పెడితే ఈ పాటలో విజువల్స్ మాత్రం విపరీతంగా ఆకట్టుకుంటుంది. జాన్వి కపూర్ బ్యూటీ తో పాటు ఎన్టీఆర్ స్మార్ట్ లుక్స్ కూడా ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ లా అనిపించాయి. ఇకపోతే ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవడం అనేది కొరటాల శివకు చాలా ఇంపార్టెంట్. మనిషిగా నాలుగు హిట్ సినిమాలు చూసిన తర్వాత ఒక డిజాస్టర్ సినిమా చేయడంతో శివ చాలా ట్రోలింగ్ కు గురి అయ్యాడు. అందరికీ సమాధానం చెప్పాలి అని చాలామంది ఊహిస్తున్నారు.

# అలా పిలవకండి ప్లీజ్..



శ్రీలీల తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. ఎందుకంటే ఈమె టాలీవుడ్ యంగ్ సెన్సేషన్. అతి తక్కువ సమయంలోనే హీరోయిన్గా తనను తాను నిరూపించుకుంది. స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ తన క్యూట్ యాక్టింగ్తో మనసు దోచింది. ముఖ్యంగా తన ఎనర్జిటిక్ డ్యాన్స్తో ప్రేక్షకులను ఫిదా చేసింది.ఇటీవలే సూపర్ స్టార్ మహేశ్ బాబుతో కలిసి గుంటూరు కారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ముద్దుగుమ్మ శ్రీలీల. అయితే ఈ చిత్రం టాక్ పరంగా డివైడ్ రెస్పాన్స్ను అందుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లనే సాధించి ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం మరిన్ని సినిమాలు చేస్తోంది. అలానే స్టార్ హీరోయిన్గా ఎదగడానికి తనకున్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటోంది.తెలుగు చిత్రసీమలో ఇప్పుడు ఏ కొత్త సినిమా అనౌన్స్ మెంట్ వచ్చినా.. అందులో హీరోయిన్ గా శ్రీలీల పేరే వినిపిస్తోంది. యంగ్ హీరోల నుంచి స్టార్ కథానాయకుల వరకు అందరూ ఈమెతోనే నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తున్నారు.సినీ ఇండస్ట్రీలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. రంగు రంగుల ఊహా ప్రపంచం కదా.. ఏదైనా జరగొచ్చు. దశ తిరిగితే ఒకరు ఓవర్ నైట్ స్టార్ అవొచ్చు. ఇంకొకరు అవశాలు దొరక్క పరాజయాలను ఎదుర్కొంటూ వాషౌట్ అయిపోవచ్చు. కాబట్టి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు, స్వాగతించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. దమాకా, స్కంద, గుంటూరు కారం, ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ వంటి వరుసగా పెద్ద సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ఇక ప్రస్తుతం రాబిన్ హుడ్, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి పెద్ద ప్రాజెక్టులతో బిజీగా ఉందీ చిన్నది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్ రేంజ్కు చేరుకున్న శ్రీలీల తనను మాత్రం.. స్టార్ హీరోయిన్ అని పిలవకండని చెబుతోంది. స్టార్ హీరోయిన్గా పేరు తెచ్చుకోవాలని ఉందని కానీ, ఇప్పుడే తనను అలా పిలవడం నచ్చదని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తక్కువ సమయంలోనే అగ్ర హీరోల సరసన నటించే అవకాశం దక్కించుకున్నా ఇప్పటికీ స్టార్ అని పిలిపించుకోవడానికి తనకింకా ఆ అర్హత రాలేదని చెప్పుకొచ్చింది. ఈ విషయమై శ్రీలీలా మాట్లాడుతూ.. "నా దృష్టిలో స్టార్ కిరీటం అన్నది ఒకటి రెండు చిత్రాల ప్రయాణంతో వచ్చేసేది కాదు. ఎన్నో వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించాలి. ఏళ్ల పాటు ప్రేక్షకులతో కలిసి ప్రయాణం చేయాలి. అప్పుడే స్టార్ అని పిలిపించుకోవడానికి తగిన అర్హత పొందానని భావిస్తా' అని చెప్పుకొచ్చింది. తనను ఎవరైనా స్టార్ అని పిలిస్తే సున్నితంగా అలా పిలవొద్దని చెబుతుంటానంది. ప్రస్తుతం తన దృష్టంతా విభిన్నమైన కథలు, పాత్రలు చేయడంపై ఉందని చెప్పుకొచ్చింది శ్రీలీలా.

## శివకార్తికేయన్ సినిమాలో బిజు మీనన్



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న మ్యాసీవ్ పాన్ ఇండియా ఎంటర్టైనర్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తెలుగు, తమిళ్ లో గ్రాండ్ గా రూపొందుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ బిజు మీనన్ పవర్ ఫుల్ రోల్ లో నటిస్తున్నట్లు మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్ లో బిజు మీనన్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియోలో బిజు మీనన్ ప్రజెన్స్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచేలా ఉంది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్, యూనిక్ సెట్టింగ్తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రం హై యాక్షన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. వరుస బ్లాక్బస్టర్ హిట్లను అందిస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్లో ఇది బిగ్గెస్ట్ అండ్ మ్యాసీవ్ మూవీ. శివకార్తికేయన్ యూనిక్, స్టైలిష్ అవతార్ లో కనిపిస్తారని అంటున్నారు. ట్యాలెంటెడ్ కన్నడ యాక్ట్రెస్ రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. సెన్సేషనల్ మ్యూజిక్ కంపోజర్ రాక్స్టార్ అనిరుధ్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అరుణ్ వెంజర మూడు ఆర్ట్ డైరెక్షన్ వహిస్తున్నారు. ఈ చిత్రానికి మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ యాక్షన్ కొరియోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in





## కోహ్లీ ఫామ్ గురించి ఆందోళన అక్కర్లేదు: దినేశ్ కార్తీక్

శ్రీలంక పర్యటనలో దారుణంగా విఫలమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫామ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ అన్నాడు. కోహ్లీని వెనకేసుకురావడం లేదని, స్పిన్ కండిషన్స్లో బ్యాటింగ్ చేయడం కష్టమని తెలిపాడు. ఇటీవ శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్ను భారత్ 0-2తో కోల్పోయింది. స్పిన్నర్లు ఆధిపత్యం చెలాయించిన ఈ సిరీస్లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. రోహిత్ శర్మ ఒక్కడే రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. విరాట్ కోహ్లీ 3 మ్యాచ్ల్లో కలిపి 58 రన్స్ చేశాడు. అంతేకాకుండా ఈ మూడు మ్యాచ్ల్లో స్పిన్ బౌలింగ్ ఆడలేక ఎల్బీగానే వెనుదిరిగాడు. తాజాగా భారత బ్యాటర్ల వైఫల్యంపై స్పందించిన దినేశ్ కార్తీక్ వారికి అండగా నిలిచాడు. ఈ ప్రదర్శనతో భారత బ్యాటర్ల ఫామ్పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. 'ఈ సిరీస్లో కఠినమైన పిచ్పై స్పిన్నర్లను ఎదుర్కోవడం బ్యాటర్లకు కష్టమే. ముందుగా దాన్ని అందరూ అంగీకరించాల్సిందే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, మరే బ్యాటర్ అయినా.. పాతబడిన బంతితో స్పిన్ వికెట్పై ఆడటం కష్టం. ముఖ్యంగా 8 నుంచి 30 ఓవర్ల మధ్య బ్యాటింగ్ చేయలేం. ఈ క్రమంలోనే భారత బ్యాటర్ల వైఫల్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నా. అన్ని పిచ్లు ఈ విధంగానే ఉండవు. కానీ స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఇది కఠినమైన పిచ్. నేను విరాట్ కోహ్లీని వెనకేసుకురావడం లేదు. కానీ స్పిన్ ఆడటం చాలా కష్టమని చెప్పగలను.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. సునాయసంగా గెలవాల్సిన తొలి వన్డేను టీమిండియా టై చేసుకుంది. విజయానికి ఒక్క పరుగు దూరంలో చివరి రెండు వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. రెండో వన్డేలో జెఫ్రీ వాండర్సే ఆరు వికెట్లతో చెలరేగడంతో ఓటమిపాలైంది. మూడో వన్డేలో దునిత్ వెల్లలాగే ఐదు వికెట్ల ధాటికి ఘోర పరాజయాన్ని చవి చూసి సిరీస్ కోల్పోయింది. 27 ఏళ్ల తర్వాత స్వదేశంలో భారత్పై శ్రీలంక వన్డే సిరీస్ గెలిచింది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో అయ్యర్ అదే అవకాశం

టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సాధించడంపై కన్నేసింది. శ్రీలంక పర్యటనతోనే సన్నాహకాలు కూడా షూరూ చేసింది. శ్రీలంక చేతిలో అనూహ్యంగా 2-0తో వన్డే సిరీస్ కోల్పోయినా.. టీమిండియా హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. ఓవైపు పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరగాల్సి ఉండగా.. ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలని బీసీసీఐ కోరుతోంది. తమ మ్యాచ్లను తటస్థ వేదికైన దుబాయ్ లేదా శ్రీలంకలో నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్కు పెద్దగా వన్డే సిరీస్లు లేవు. ఇంగ్లండ్తో మాత్రమే మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. అది కూడా ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు ఫిబ్రవరిలో జరగనుంది. ఇటీవల భారత జట్టు ప్రదర్శన నేపథ్యంలో కొందరు ఆటగాళ్లు వన్డే టీమ్లో చోటు కోల్పోయే అవకాశం ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, శుభ్మన్ గిల్, హార్దిక్ పాండ్యాల పేర్లు దాదాపు ఖరారవ్వగా.. మిగతా ఆటగాళ్లను మాత్రం వారి ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయనున్నారు. వైస్ కెప్టెన్ హోదాలో శుభ్మన్ గిల్ చోటుకు డోకా లేకున్నా.. టెస్ట్ సిరీస్ల్లో అతను మెరుగ్గా రాణించాల్సిన అవసరం ఉంది. బ్యాకప్ ఓపెనర్గా యశస్వి జైస్వాల్ను ఎంపిక చేయవచ్చు. శ్రీలంక పర్యటనలో దారుణంగా విఫలమైన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్లు ఇప్పటికే టీ20, టెస్ట్ సిరీస్ల్లో కూడా చోటు కోల్పోయారు.



రాహుల్ బ్యాకప్ వికెట్ కీపర్గా టెస్ట్ సిరీస్లు ఆడనున్నా.. వన్డే ఫార్మాట్లో సంజూ శాంసన్కు అవకాశాలు దక్కవచ్చు. శ్రేయస్ అయ్యర్ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి భారత జట్టులోకి రావాల్సిన అవసరం ఉంది. హెడ్ కోచ్ గంభీర్ సహకరిస్తే అతను టెస్ట్ జట్టులో చోటు దక్కవచ్చు. టెస్ట్ల్లో మెరుగ్గా రాణిస్తేనే వన్డేల్లోనూ కొనసాగుతాడు. ఉపఖండపు పరిస్థితుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండటంతో స్పిన్నర్లకు అధిక ప్రాధాన్యత దక్కనుంది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తుది జట్టులో కొనసాగనుండగా.. రవి బిష్ణోయ్ మూడో స్పిన్నర్గా ఆడనున్నాడు. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్లు ఎంపికవ్వనున్నారు. హర్షిత్ రాణా వంటి యంగ్ బౌలర్కు కూడా చోటు దక్కవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు: రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, సంజూ శాంసన్, రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ, రవి బిష్ణోయ్, అర్ష్దీప్ సింగ్, మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా

## కోహ్లీతో తనను పోల్చడం సరికాదు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో తనను పోల్చడం సరికాదని మహిళా ప్లేయర్ స్మృతి మంధాన అన్నారు. 18 నెంబర్ జెర్సీని ధరించినంత మాత్రానా కోహ్లీ పోలుస్తారా? అని ప్రశ్నించారు. విరాట్ కోహ్లీ ఆటగాడిగా ఎంతో సాధించాడని, అతను వరల్డ్ బెస్ట్ బ్యాటర్ అని చెప్పుకొచ్చింది. భారత మహిళా క్రికెట్లో సూపర్ స్టార్ అయిన స్మృతి మంధాన.. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కి కెప్టెన్గా వ్యవహరిస్తోంది. రెండో సీజన్లోనే టైటిల్ అందించింది. దాంతో ఆమెను అంతా లేడీ కోహ్లీ అని పిలుస్తారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోహ్లీతో తనను పోల్చడాన్ని స్మృతి మంధాన తప్పుబట్టింది. 'నాకు పోలికలు ఏమాత్రం నచ్చవు. 18వ నెంబర్ జెర్సీని ధరించినంత మాత్రానా నన్ను కోహ్లీతో పోల్చడం సరికాదు. ఓ ఆటగాడిగా విరాట్ కోహ్లీ ఎంతో సాధించాడు. అతనో దిగ్గజ ఆటగాడు. వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ



గెలిచాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది చాలా వరకు లక్పై ఆధారపడి ఉంటుందని నా ఫీలింగ్. ఏమో.. మేం సాధించిన డబ్ల్యూటీసీ టైటిల్తో ఆర్సీబీ తలరాత మారవచ్చు.'అని తెలిపింది. ప్రస్తుతం స్మృతి మంధాన టీమిండియా మహిళల వైస్ కెప్టెన్గా వ్యవహరిస్తోంది. కోహ్లీ తరహాలోనే పరుగుల మోత మోగిస్తోంది. ఈ ఏడాది మంధాన సూపర్ ఫామ్లో ఉంది. సౌతాఫ్రికాతో వరుసగా రెండు శతకాలు నమోదు చేసింది. సఫారీలతో జరిగిన ఏకైక టెస్ట్లో 149 పరుగులతో రాణించింది. ఈ ప్రదర్శనతో ఐసీసీ మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును అందుకుంది. ఇటీవల ముగిసిన మహిళల ఆసియాకప్ 2024లోనూ సత్తా చాటింది. కానీ ఈ టోర్నీ ఫైనల్లో భారత్.. శ్రీలంక చేతిలో ఓటమిపాలైంది. ప్రస్తుతం మంధాన ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న మహిళల 100 లీగ్ ఆడుతోంది.

## నీరజ్ చోప్రా తల్లిని కొనియాడిన షోయబ్ అక్తర్!

భారత జావెలిన్ త్రోయర్, గోల్డెన్ మ్యాన్ నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవిపై పాకిస్థాన్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్ప్రెస్ షోయబ్ అక్తర్ ప్రశంసల జల్లు కురిపించాడు. అమ్మ ప్రేమ అంటే అట్లుంటదని కొనియాడాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో నీరజ్ చోప్రా రజత పతకం గెలవగా.. పాకిస్థాన్ బల్లెం వీరుడు అర్షద్ నదీమ్ బంగారు పతకం సాధించిన విషయం తెలిసిందే. ఈటెను 92.97 మీటర్ల దూరం విసిరిన నదీమ్.. ఒలింపిక్స్లో సరికొత్త రికార్డ్ నమోదు చేశాడు. మరోవైపు నీరజ్ చోప్రా టోక్యో ఒలింపిక్స్ 2020 కంటే మెరుగైన ప్రదర్శన చేసినా అర్షద్ నదీమ్ను ధాటలేకపోయాడు. ఈటెను 89.45 మీటర్లు మాత్రమే విసిరి రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ సారి గోల్డ్ మెడల్



సాధించనందుకు తనను క్షమించాలని భారత ప్రజలను కోరాడు. మరోవైపు నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి మాత్రం.. బంగారు పతకం గెలిచిన అర్షద్ నదీమ్ కూడా తన కొడుకేనని చెప్పింది. వారిద్దరూ పోటీపడుతుంటే చూడముచ్చటంగా ఉందని తన ప్రేమను చాటుకుంది. సరోజ్ దేవి చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్గా మారాయి. ఆమెపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమయ్యాయి. తాజాగా సరోజ్ దేవి వ్యాఖ్యలను షోయబ్ అక్తర్ కొనియాడాడు. ఇలా చెప్పడం ఒక తల్లికి మాత్రమే సాధ్యమని ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు. 'ఎవరో స్వర్ణ పతకం సాధిస్తే.. అతను కూడా మా కుమారుడే అని ఆమె చెప్పారు. ఇలా చెప్పడం ఒక తల్లికి మాత్రమే సాధ్యం. నిజంగా ఇదొక అద్భుతం'అని ఎక్స్లో షోయబ్ అక్తర్ రాసుకొచ్చాడు. పాకిస్థాన్ తరఫున వ్యక్తిగత గోల్డ్ సాధించిన తొలి అథ్లెట్గా అర్షద్ నదీమ్ చరిత్ర సృష్టించాడు. అంతేకాకుండా 32 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఒలింపిక్ మెడల్ అందించాడు. 1992 ఒలింపిక్స్లో పాకిస్థాన్ చివరిసారిగా మెడల్ సాధించింది. ప్రస్తుతం అర్షద్ నదీమ్ పాకిస్థాన్లో హీరోగా మారిపోయాడు. అతనిపై రివార్డుల వర్షం కురుస్తోంది. భారత్, పాకిస్థాన్ మధ్య సత్సంబంధాలు ఉండాలని కోరుకునే పాకిస్థాన్ ఆటగాళ్లలో షోయబ్ అక్తర్ ముందుంటాడు. ఇరు దేశాల మధ్య క్రీడా సంబంధాలు మెరుగుపర్చాలని అతను ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అక్తర్ ఏనాడు కూడా భారత్పై విద్వేశపూరిత వ్యాఖ్యలు చేయలేదు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).